



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 163 పేజీలు - 08

మంగళవారం, సెప్టెంబర్ 5, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati





## ముందే టిక్కెట్లు ప్రకటించడం
# భారంగా మారిందా.?

### - బీఆర్ఎస్ అభ్యర్థుల వేదన



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాజకీయాలంటే ఖర్చు. అది ఆషామాషీ ఖర్చు కాదు. ఊహించనంత ఖర్చు పెట్టుకోవాలి. అదీ ముందుగానే రంగంలోకి దిగితే ఇక చెప్పాల్సిన పని లేదు. ఇప్పుడు బీఆర్ఎస్ తరపున టిక్కెట్లు పొందిన వారి పరిస్థితి అంతే ఉంది. ఓ వైపు టిక్కెట్లు పొందిన ఆనందం ఉంటే మరో వైపు రోజువారీ ఖర్చులు పెరిగిపోవడం వారిని ఆందోళనకు గురి చేస్తోంది.

**మూడు నెలల పాటు ప్రజల్లోనే ఉండాలని కేసీఆర్ ఆదేశం**

బీఆర్ఎస్ అభ్యర్థుల తొలి జాబితాను సీఎం కేసీఆర్ ఆగస్టు 21న ప్రకటించారు. అది కూడా ఒకేసారి 115 మంది పేర్లతో కూడిన లిస్టును వెలువరించారు. ఆ జాబితాలో చోటు దక్కిన వారి ఆనందానికి అవధుల్లేవు. సీటు దక్కిన వారు వెనువెంటనే రంగంలోకి దిగి, క్షేత్రస్థాయిలోకి వెళ్లాలని పార్టీ అధినేత ఆదేశించారు. ఇక మూణ్నెల్లపాటు హైదరాబాద్‌లో ఎవరూ ఉండొద్దు నియోజవర్గాలకు వెళ్లండి, జనంతో మమేకం కావాలని ఆదేశిచింది. దీంతో అభ్యర్థులందరూ 'ఎలక్షన్ గ్రౌండ్'కి వెళ్లిపోయారు. కానీ రోజు రోజుకు నేతల్లో ఉత్సాహం తగ్గిపోతోంది. దీనికి కారణం ఖర్చులు ఎన్నికల కోసం ఇప్పటి నుంచే 'అన్నీ చూసుకోవాలి అన్నీ భరించాలి

6లో ▶

## దేశం కోసం అవిశ్రాంత
# శ్రామికుడు

**- 9 ఏళ్లలో ఒక్క సెలవూ తీసుకోని ప్రధాని**
**- 3 వేల ఈవెంట్లకు హాజరు**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురించి వివరించాల్సి వచ్చినప్పుడు చాలా మంది చెప్పేది ఆయన దినచర్య గురించి. రోజులో ఎక్కువ సమయంలో ఆయన విధుల్లోనే ఉంటారని అంటారు. రోజుకు 17 నుంచి 18 గంటలు పని చేస్తారని చెబుతారు. ఈ విషయంపై ప్రధానమంత్రి కార్యాలయం తాజాగా అధికారికంగా స్పందించింది. 2014లో నరేంద్ర మోదీ భారత ప్రధానమంత్రి పదవి చేపట్టిన నాటి నుంచి అంటే గత 9 ఏళ్లుగా మోదీ ఒక్కటంటే ఒక్క రోజు కూడా సెలవు తీసుకోలేదు. ఈ విషయాన్ని స్వయంగా ప్రధానమంత్రి కార్యాలయమే చెప్పుకొచ్చింది. సమాచార హక్కు చట్టం కింద పుణేకు చెందిన వ్యవస్థాపక కార్యకర్త ప్రఫుల్ సి సర్దా అడిగిన ప్రశ్నలపై పీఎంవో సమాధానం ఇచ్చింది. 2014 భారత ప్రధానమంత్రి అయినప్పటి నుంచి పీఎం మోదీ ఎన్ని రోజులు సెలవు తీసుకున్నారని పీఎంవోను ఆయన అడిగారు. దీనిపై స్పందించిన ప్రధానమంత్రి

6లో ▶

## తెలంగాణ బీజేపీలో టిక్కెట్ సీజన్

**- అప్లికేషన్లతో పార్టీ ఆఫీసుకు నేతల క్యూ**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ బీజేపీ అసెంబ్లీ అభ్యర్థుల ఎంపిక కసరత్తును ప్రారంభించింది. సోమవారం ఉదయం నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. నాంపల్లిలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఇందు కోసం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు. సెప్టెంబర్ 10వ తేదీ వరకు ఈ దరఖాస్తులను స్వీకరించనున్నారు. బీజేపీ అభ్యర్థుల ఎంపికలో ఇది సరికొత్త సంప్రదాయం. పార్టీ చరిత్రలోనే బీజేపీ పార్టీలో తొలిసారి అభ్యర్థుల ఎంపికకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఇప్పటి వరకూ అభ్యర్థుల ఎంపిక కోసం దరఖాస్తులు తీసుకోలేదు.

**- క్రిమినల్ కేసులు సహా మొత్తం వివరాలతో దరఖాస్తు**

ఇతర పార్టీల్లో ఉన్న వారైనా దరఖాస్తు చేసుకునే

6లో ▶

## ఏపీలో గెలిచేదెవరు.?

**- పొత్తుల్లో కొత్త లెక్కలు**



అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఎన్నికల వేళ పొత్తుల్లో కొత్త లెక్కలు తెర మీదకు వస్తున్నాయి. సీఎం జగన్ లక్ష్యంగా టీడీపీ, జనసేన ఒకటవుతున్నాయి. బీజేపీ నిర్ణయం కీలకం కానుంది. ఇదే సమయంలో బీజేపీ కేంద్రం నాయకత్వం ఏపీలో రాజకీయం పైన వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. సర్వేల ద్వారా ఎప్పటికప్పుడు ఎవరికి గెలుపు అవకాశం ఉందనేది అంచనా వేస్తోంది. తాజా సర్వేతో ఒక స్పష్టత వచ్చినట్లు సమాచారం. దీంతో, ఢిల్లీ కేంద్రంగా రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది.

6లో ▶

## గద్వాల ఎమ్మెల్యేగా
# డీకే అరుణ

**- కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు**



న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయాలు రోజుకో మలుపు తీసుకుంటున్నాయి. ప్రస్తుతం రాష్ట్రమంతా వచ్చే ఎన్నికల కోసం కసరత్తు చేస్తుంటే కొన్ని నియోజకవర్గాల్లో మాత్రం సిట్టింగ్ ఎమ్మెల్యేల ఎన్నికలు చెల్లవంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పులు ఇవ్వటం ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డిపై అనర్హత వేటు వేయగా అక్కడ బీజేపీ నేత డీకే అరుణనే ఎమ్మెల్యే అని కోర్టు తీర్పునిచ్చిన

6లో ▶

## విద్యుత్ ఛార్జీలు నియంత్రిస్తాం

**- నాణ్యమైన విద్యుత్ అందిస్తాం**

- పశ్చిమ గోదావరి జిల్లాలో లోకేశ్ యువగళం
- ఉండి నియోజకవర్గంలో ఆక్వా రైతులతో ముఖాముఖి
- గోదావరి జిల్లాల్లో రోడ్లు సూపర్ అంటూ లోకేశ్ సెటైర్
- టీడీపీ వచ్చాక వైట్ టాప్ రోడ్లు వేస్తామని హామీ
- ఎంత ఖర్చయినా భరిస్తామని వెల్లడి



ప. గోదావరి (ప్రశ్న న్యూస్) టీడీపీ అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్ ఛార్జీలను నియంత్రిస్తామని, నాణ్యమైన విద్యుత్ అందిస్తామని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. పశ్చిమ గోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం పరిధిలో పర్యటిస్తున్న నారా లోకేశ్ ను కోలమూరు గ్రామస్థులు కలిసి తమ సమస్యలు పరిష్కరించాలంటూ వినతి పత్రం అందజేశారు. తాగు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కోలమూరు గ్రామ ప్రజలు నారా లోకేశ్ ముందు వాపోయారు.

6లో ▶

## అంతర్గత గొడవపై రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

- పార్టీలోని అంతర్గత గొడవ నెట్ ప్రాక్టీస్ వంటిదన్న టీపీసీసీ చీఫ్
- కాంగ్రెస్‌లో ఎవరైనా టిక్కెట్ అడగవచ్చునన్న రేవంత్ రెడ్డి
- తెలంగాణ కాంగ్రెస్‌పై ఏఐసీసీ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని వ్యాఖ్య
- సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరిన జగ్గారెడ్డి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత గొడవ నెట్ ప్రాక్టీస్ వంటిది అంటూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాము నెట్ ప్రాక్టీస్ చేసి, ఎదుటివాడిపై (పార్టీపై) గట్టిగా ఫైట్ చేస్తామని చెప్పారు. సోమవారం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఎవరైనా టిక్కెట్ అడగవచ్చునని చెప్పారు. ఈ నెల 6న కేసీ వేణుగోపాల్ హైదరాబాద్‌కు రానున్నట్లు వెల్లడించారు. బోయినపల్లిలోని రాజీవ్ గాంధీ నాలెడ్జ్ సెంటర్‌కు శంకుస్థాపన చేస్తామన్నారు.

6లో ▶

## ఎన్నికలు లేకపోతే వ్యాపారాలు ఏమైపోవాలి.?



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) వన్ నేషన్ - వన్ ఎలక్షన్ కు ప్రధాన కారణంగా కేంద్రం చూపిస్తున్న అంశం ఎన్నికల ఖర్చు. పది వేల కోట్లు ఖర్చయిపోతున్నాయని పదే పదే ఎన్నికలతో పాలనకు ఆటంకాలు వస్తున్నాయని చెబుతోంది. అభివృద్ధి పనులు జరగడం లేదని కేంద్రం వాదన. కానీ నిశితంగా పరిశీలిస్తే ఎన్నికల వల్ల సమాజానికి దేశానికి ఎంతో మేలు జరుగుతోంది. ఎన్నికలు లేకపోతే చాలా వరకూ నష్టపోయే వ్యాపారాలు ఉన్నాయి.

**- రాజకీయం మీద ఆధారపడిన వ్యాపారాలెన్నో.?**

ఒక్క సారి ఎన్నికలు వస్తున్నాయంటే ఎన్నో వ్యాపారాలు యాక్టివ్ అవుతాయి. డిజిటల్ మీడియా దగ్గర నుంచి జెండాలు తయారు చేసే వరకూ అలాగే అడ్డాకూలీల వరకూ అందరికీ పని లభిస్తుంది. ఎలక్షన్లు వస్తే.. నిరుపేదలకూ అది సీజనే. ఓ రకంగా పెద్ద ఎత్తున వ్యాపారాలు ఆర్థిక వ్యవహారాలు జరగడానికి ఎన్నికలు

6లో ▶

## ఓటమి భయంతోనే బీజేపీ జమిలి అంటుంది

- బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై హరీశ్ రావు ఫైర్
- దక్షిణాదిపై బీజేపీకి ఎందుకంత చిన్నచూపు అంటూ ఆగ్రహం
- డిక్లరేషన్ లు అంటూ నాటకాలు ఆడుతున్నారంటూ కాంగ్రెస్ నేతలపై విమర్శలు

6లో ▶



## శ్రీనివాస్‌గౌడ్ ఎలక్షన్ పిటిషన్‌పై అడ్వకేట్ కమిషన్ నియామకం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎలక్షన్ పిటిషన్ పై హైకోర్టు అడ్వకేట్ కమిషన్ ను నియమించింది. సెప్టెంబర్ 11 తేదీ లోపు అడ్వకేట్ కమిషనర్ విచారణ పూర్తి చేయనున్నారు. ఆ సమయంలోగా విచారణ పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించింది. అడ్వకేట్ కమిషనర్

6లో ▶



## రాజధాని రైతులకు కౌలు ఎప్పుడు ఇస్తారు.?

**- ఏపీ ప్రభుత్వానికి హైకోర్టు ప్రశ్న**

అమరావతి (ప్రశ్న న్యూస్) అమరావతి ప్రాంత రైతులకు కౌలు చెల్లింపు వ్యవహారంపై హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. తమకు వార్షిక కౌలు చెల్లించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ

6లో ▶

# భద్రాద్రి జిల్లా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం




కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో జిల్లాలో గల ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు 1500 పై చిలుకు ఉద్యోగస్తులు పాల్గొన్నారు. లక్ష మందితో కూడిన తెలంగాణా రాష్ట్ర ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతో మహా గర్జన సభ హైదరాబాద్ మహానగరంలో త్వరలోనే నిర్వహించుటకు జేఏసి పిలుపునిచ్చింది. తెలంగాణ ఉద్యమం నుండి మొదలుకొని నేటి బంగారు తెలంగాణ వరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించటంలో ప్రముఖ భూమిక పోషించి రాష్ట్ర ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వానికి అండగా నిలిచారు. అలాగే గవర్నమెంట్ కూడా ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వారి కుటుంబ సభ్యులైన 6 లక్షల కుటుంబం కోసం తమకు అండగా ఉండాలని సీఎం ను కోరుకుంటున్నామన్నారు. ఇన్ని సంవత్సరాలుగా శాంతియుతంగా సీఎం కేసీఆర్ పట్ల విదేయతతో రాష్ట్ర ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తులం సభలు నిర్వహించుకుంటునాము. ఇక నైన మా బాధలు పెద్ద మనస్సుతో అర్థం చేసుకొని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తారని ఈ సభ ద్వార ఔట్ సౌర్సిగ్ ఉద్యోగస్తులం ఆశిస్తునామన్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న ఎందరో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను బలి తీసుకుంటున్న ఏజెన్సి వ్యవస్థని తక్షణమే రద్దు చేసి తమకు ప్రభుత్వమే నేరుగా జీతాలు ఇవ్వాలి. గవర్నమెంట్ ఒక్కోక్క ఉద్యోగి తరపున 18 శాతం జీఎస్టీ సెంట్రల్ వారికి, 5శాతం కమిషన్ ఏజెన్సీ కి ఇవ్వడం జరుగుతుందన్నారు. దీని వల్ల గవర్నమెంట్ కూడా ఆర్ధిక భారం పెరుగుతుందని, తమకు చాలిచాలని జీతాలు ఇస్తున్నారు. అందుకే రద్దు చేసి నేరుగా ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జీతాలు ఇస్తూ తమ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు, కుటుంబాలకు భద్రత కలిపిస్తూ 2020 పిఆర్సీ బకాయలను ఇచ్చి 2023 పిఆర్సీ ని కుడా అమలు చేయాలనీ ఈ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేదిక ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. 3 సంవత్సరాల కాలపరిమితి పూర్తియిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తక్షణమే రెగ్యులర్ చేయాలని, 3 సంవత్సరాల కాలపరిమితి లోపు ఉన్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకి ఏజెన్సి లను రద్దు చేసి, ప్రభుత్వమే నేరుగా ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించాలని, రాష్ట్రంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తులందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, రాష్ట్రంలో ఇప్పటివరకు మరణించిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబాలకు రూ.5.00 లక్షల ఆర్ధిక సహాయం చేస్తూ, వారి కుటుంబలో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. ఉద్యోగులను ఇష్ట రీతిన బదిలీలు చేయకూడదని, ఒక్క ఔట్ సోర్సింగ్ ఉద్యోగిని కూడా తొలగించకూడదని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా సెలవులు మంజూరు చేయాలని, 2020 పిఆర్సీ ప్రకారం బకయాలు అందరికి తక్షణమే చెల్లించాలని, అలాగే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకి 2023 పిఆర్సీ ప్రకారం కూడా జూలై 2023 నుంచే వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జేఏసీ నాయకులు పులి లక్ష్మయ్య, జిల్లా జేఏసీ నాయకులు దిలీప్, కొండా రెడ్డి, సునీత, అలి, సత్యనారాయణ, శ్రీనివాస్, శ్రీకాంత్, కిరణ్ కుమార్ మిగిలిన సభ్యులు పాల్గొన్నారు.

# బోయిన్ పల్లి మార్కెట్ని రోల్ మోడల్గా మార్చినా తలసాని శంకర్ యాదవ్

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డులో గత కొన్నేళ్లుగా సమస్యలు పట్టి పీడిస్తున్నాయి.అధికారు లు, పాలకమండలి ఉన్న పట్టి పట్టనట్టు వ్యవహరిస్తూ,అందరి ఇబ్బందులకు కారణం అయ్యారు.ముఖ్యంగా బోయిన్పల్లి మార్కెట్లో గత నాలుగేళ్లుగా అరవెల్స్ అధికంగా రావడం వల్ల ట్రాఫిక్ జామ్ తో నరకంచూసేవారు.మార్కెట్ యార్డుటెండర్ ద్వారా ఏర్పాటు చేసిన పన్నెండు మంది సెక్యూరిటీ సిబ్బంది ఇరవై మూడు ఎకారాల్లో విస్తరించి ఉన్న మార్కెట్కి సేవలు అందించలేక పోతున్నారు.అందుకే నిత్యం మార్కెట్లో అష్టాద్రిగబంధం చేస్తున్న ట్రాఫిక్ జామ్ కమీషన్ ఏజెంట్లల్లో లొల్లి పెట్టి చిన్నగా తప్పించుకునేది.ఇక అసలు విషయానికి వస్తే తలసాని శంకర్ యాదవ్ ఈ సూక్ష్మన్ని గమనించి ,అసోసియేషన్ ఎన్నికలు తర్వాతతన మార్క్ ను చూపించాలి అనుకున్నారు, అనుకునంటేనిన్న సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడి గా బాధ్యతలు స్వీకరించి కమీషన్ ఏజెంట్లు ఆశ్చర్యపోయేలా, శిక్షణలో ఆరితేరిన అనుభవం ఉన్న పదిమంది సెక్యూరిటీ సిబ్బంది ని బోయిన్పల్లి మార్కెట్ పాలకమండలికి అప్పజెప్పారు.గౌరవ అధ్యక్షులు సోమ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పదిమంది సెక్యూరిటీ సిబ్బంది కి రెండు మాసాలు పాటు అసోసియేషన్ గౌరవ వేతనం చెల్లిస్తుందని , అలాగే ఈ రెండు నెలలు అసోసియేషన్ ఏర్పాటు చేసిన సెక్యూరిటీ సిబ్బంది సేవలు బాగుంటే, గౌరవనీయులు తలసాని శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో మార్కెటింగ్ సంచాలకులను కలిసి బోయిన్పల్లి మార్కెట్లో సెక్యూరిటీ సిబ్బంది అందిస్తున్న సేవలు గురించి చర్చిస్తామని, భవిష్యత్తులో మార్కెటింగ్ శాఖ సిబ్బంది బాధ్యతలు స్వీకరించే లా ఉన్నత అధికారులను కోరుతామన్నారు.ఏదేమైనానేటి నుంచి బోయిన్పల్లి మార్కెట్లో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారు సోమ దేవేందర్ రెడ్డి, తలసాని శంకర్ యాదవ్ .అలాగే రాబోయే రోజుల్లో కూడా మార్కెట్ని మరింత రోల్ మోడల్ గా తీర్చిదిద్దాలని ఆలోచనలో ఉన్నట్లు శంకరన్న వెల్లడించారు .బోయిన్పల్లి మార్కెట్ చైర్ పర్సన్ రాగిరి హారిక మాట్లాడుతూ తాను బాధ్యతలు చేపట్టి ఏడు మాసాలు గడిచాయి, కానీ మాసోదరులు తలసాని శంకర్ యాదవ్ తాను బాధ్యతలు స్వీకరించిన మొట్టమొదటి రోజేతలసాని మార్క్ ను చూపించారు, నిజంగా చాలా సంతోషంగా ఉందని నిజంగా ఈ రోజు ప్రమాణోత్సవ కార్యక్రమం ఓపండుగలా ఉందన్నారు రాగిరి.అలాగే నూతనంగా బాధ్యతలు చేపట్టిన కార్యదర్శి వెంకన్న కమిషన్ ఏజెంట్లకి ఎలాంటి సహాయ సహకారం కావాలన్నా మేము రేఢీ అన్నారు.



ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్,గౌరవ అధ్యక్షులు సోమదేవేందర్ రెడ్డి, మార్కెట్ చైర్ పర్సన్ రాగిరి హారిక, సెక్రటరీ వెంకన్న, గ్రేడ్ "టూ "జె.సత్యనారాయణ ,వైస్ ప్రెసిడెంట్ బాలమల్లు, గటాటి భద్రప్ప, మిర్యాలశీను, జనరల్ సెక్రటరీ ఆర్వీసి చంద్ర శేఖర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ సిహెచ్హనుమంతురావు ,ట్రేజరర్ పికే.కృష్ణ, ఆర్గనైజర్భిక్షపతి, సభ్యులు అంజి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బోయిన్ పల్లి మార్కెట్లో నూతన అసోసియేషన్ కొలువు తీరింది

**కొత్త కొలువుతో సరికొత్త సంస్కరణలు.**
**అసోసియేషన్ లో 34మందికి న్యాయం చేసిన అధ్యక్షుడు.**
**కన్నులపండుగగా ప్రమాణోత్స వం కారిక్రమాం.**
**నూతన కమిట్కిఅభినందనలు తెలిపిన చైర్ పర్సన్, సెక్రటరీ.**
**ఐక్యతతో ముందుకు, అందరి తో అభివృద్ధి.**
**గతంవద్దు,వర్తమానం,భవిష్యత్తు అభివృద్ధి సోపానాలు.**





కంటోన్మెంట్ ( ప్రశ్న న్యూస్) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్లో నూతనంగాఎన్నికైన కార్యవర్గంప్రమాణోత్సవం ఘనంగా నిర్వహించారు మార్కెట్ పెద్దలు.గత కొన్నేళ్లుగా బోయిన్పల్లి మార్కెట్లో సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ లో ఎన్నికలు నిర్వహించలేని విషయం అందరికి తెలిసిందే.గత నెల పద్దెనిమిదో తారీఖున జనరల్ బాడీ సమావేశంనిర్వహించారు.తదనంతరం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన పెద్దలు, అలాగే గత ఆగస్టు నెలలో ఇరవై ఏడో తేదీన సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు యూనాన్మాస్గాతలసాని శంకర్ యాదవ్ ఎన్నుకోవడం జరిగింది.సభలో గౌరవ అధ్యక్షులు సోమ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నికలు షెడ్యూల్ ప్రకటించినట్లు సెప్టెంబర్ నాలుగో తేదీనప్రమాణస్వీకారోత్సవం ఉంటుందని చెప్పారు.అదే విధంగా నిన్న సోమవారం బోయిన్పల్లి మార్కెట్లో ఉన్న శ్రీ సిద్ధి బుద్ధి వినాయక స్వామి గుడిలో ప్రమాణోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు .సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియే షన్ అధ్యక్షుడు గా తలసానిశంకర్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్బాలమల్లు, గటాటి భద్రప్ప, మిర్యాలశీను, జనరల్ సెక్రటరీచిరుగాలి.చంద్ర రెడ్డి (ఆర్వీసి) జాయింట్ సెక్రటరీ సిహెచ్ హనుమంతురావు, తలసాని నర్సింగ్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి,సతీష్ కుమార్ , ట్రెజరీ కృష్ణ, న్యాయ సలహాదారులు నితీష్,అడ్వాజర్ జగన్ మోహన్ రెడ్డి,ఆర్గనైజేర్లు అంజి, దేవేందర్, రాజ్ కుమార్, బిక్షపతి, రాజు, సురేందర్, కమిటీ సభ్యులు మధుకుమార్, లక్ష్మణ్ , శీను, చంద్రశేఖర్,మధు, సదానందం,వేణుగోపాల్ రెడ్డి, కృష్ణ, అయిలేష్, సత్యనారాయణ, శేఖర్రెడ్డి, చంద్రమోహన్, కనకయ్య, అంజయ్య, రాజు తదితరులతోకమిటీ లో చోటు కల్పించినతలసాని శంకర్ యాదవ్.సికింద్రాబాద్ వెజిటబుల్ కమిషన్ ఏజెంట్లు అసోసియేషన్ అధ్యక్షుడు గా ప్రమాణం చేసిన నాకు చాలా సంతోషంగా ఉందని,ఈ కార్యవర్గం లో మూడేళ్ల కాలపరిమితి లో మూడు తరాలు గుర్తుండేలా సేవలందిస్తానని తలసాని శంకర్ యాదవ్ వెల్లడించారు.అలాగే బోయిన్పల్లి మార్కెట్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యంగా మార్కెట్ యార్డు లో అందరినీ ఇబ్బందులకు గురి చూసే సమస్య ట్రాఫిక్ జామ్.నేడు ఈ ప్రమాణస్వీకారోత్సవం వేదిక సాక్షిగా మా అసోసియేషన్ తరపున మార్కెట్ కి సంబంధం లేకుండా పదిమంది సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేస్తున్నట్లు తలసాని పేర్కొన్నారు.ఇక ట్రాఫిక్ కష్టాలు దరిచేరవని అందరూ కలిసి ఆనందంగాఉత్సాహంగా వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వెదజల్లుతూ దందాజోరుగా జరుగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.అలాగే ఏ సమస్యలు ఉన్న అసోసియేషన్ దృష్టి కి తీసుకురావాలని సభ్యులను కోరారు.కొత్తగాకొలువు తీరిన సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ కి పాలకమం డలి చైర్ పర్సన్ రాగిరి హారిక, మార్కెట్ ఉన్నత శ్రేణి అధికారి వెంకన్న, గ్రేడ్ 2 జె.సత్యనారా యణ తదితరులు అభినందన లు తెలియజేశారు.

# భారీ మెజార్టీతో ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ను గెలిపించుకుంటాం

## – బండారి శ్రీవాణి



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గం నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ఉప్పల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బిజెపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ కు బిజెపి పార్టీ అభ్యర్థి గా అధిష్టానం టికెట్ కేటాయించాలని తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి ని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించిన రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారి శ్రీవాణి బిజెపి డివిజన్ అధ్యక్షులు బండారి వెంకట్ రావు, ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టారని రామంతపూర్ లో భగత్ లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అక్కడ ఇల్లు కట్టుకున్న వారి ఇల్లు తొలగిస్తానంటే ప్రభాకర్ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు ధర్నాలు చేపట్టి వారికి న్యాయం చేశాడని రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేని కాలనీల లో ప్రజల అవసరాలను తీర్చాడని ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభాకర్ కే బిజెపి పార్టీ నుంచి టికెట్ కేటాయించాలని ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షుడికి విన్నవించామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమం లోబిజెపి సీనియర్ నాయకులు ముత్తినేని జగదీష్, మేడ్చల్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి రేవు నరసింహ,రామంతపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శులు సంకూరి కుమారస్వామి, వులు గోండ నారాయణ దాస్, పడిగం నగేష్, వంగాల సంతోష్ గుప్త, రామంతపూర్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు తాళ్ల మంగ గౌడ్, వీణా , తదితరులు పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లి యువకుడు గల్లంతు



జగిత్యాల (ప్రశ్న న్యూస్) జగిత్యాల గ్రామీణ మండలం హైదరపల్లి వాగులో చేపల వేటకు వెళ్లిన కొండ్ర విద్యాసాగర్ అనే జాలరు గల్లంతయ్యాడు.నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటం తో కొట్టుకుపోయాడు అని స్థానిక ప్రజలు తెలిపారు.

అతని కోసం జగిత్యాల రూరల్ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు,జగిత్యాల రూరల్ ఎస్సై సధాకర్ తెలిపారు.

# సెలక్షన్ గ్రేడ్ అధికారిని కలిసిన బోయిన్ పల్లి హమాలీ యూనియన్



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డు నూతన సెలక్షన్ గ్రేడ్ అధికారి గా బాధ్యతలు చేపట్టిన వెంకన్న ను కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన బోయిన్పల్లి వెజిటబుల్ మార్కెట్ హమాలీ యూనియన్ నాయకులు.ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహమాట్లాడుతూ మార్కెట్లో కార్మికుల హక్కులు పరిష్కరించేందుకు, అలాగే మార్కెట్ని భవిష్యత్తులోఅభివృద్ధి పథంలో నడిపేందుకు కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఉన్నత శ్రేణి అధికారిఎం.వెంకన్న పాటుపడాలని బోయిన్పల్లి మార్కెట్ హమాలీ యూనియన్ తరుపున విజ్ఞప్తి చేశారు.అలాగే నూతనంగాఎన్నికైనటువంటి సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు సోమ దేవేందర్ రెడ్డి, అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్, మిగితా సభ్యులందరికీ శు భాకాంక్షలు తెలుపుతూ, బోయిన్పల్లి మార్కెట్లో హమాలీల సంక్షేమానికి కృషి చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపప్రధాన కార్యదర్శి నర్సింహా కోరారు.ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ని.ఎల్లయ్య,బి.రాజయ్య కుమార్,పి.రాజు,సంపత్, ఎన్.లింగం తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన పోటీ పరీక్షల కార్యశాల





నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్ ) గూడూరు పట్టణంలోని స్థానిక ఎస్. కె. ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ పోటీ పరీక్షల లో రాణించడం ఎలా, ప్రభుత్వ ఉద్యోగాల సాధించడం లోని మెళుకువలు గురించి విద్యార్థులకు అవగాహన కోసం కళాశాలలో చరిత్ర అధ్యాపకుడు డాక్టర్ గోవిందు సురేంద్ర ఆధ్వర్యంలో వర్క్ షాప్ ను జరిపినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. కావాలి జవహర్ భారతి డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ జె. కృష్ణ ప్రసాద్ బాబు, నెల్లూరు దొడ్ల కౌసల్యమ్మ కళాశాల అధ్యాపకులు డాక్టర్ తోటకూర రాంబాబు రాపూరు డిగ్రీ కళాశాల అధ్యాపకులు జె. స్వరూప విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమములో పాల్గొన్నారు. మన జిల్లా కు మన వూరికి మన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావడానికి ఉన్నత ఉద్యోగాలు ను సంపాదించడం ద్వారా సాధించవచ్చు అని, విద్యార్థులు ప్రతి పరీక్ష స్వరూపాన్ని బాగా అర్థం చేసుకొని చదవాలని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై. శ్రీనివాసులు, డాక్టర్ కె.శివ ప్రసాద్, శైలజ, ఝాన్సీ వాణి, శ్రీధర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఈగ. బాలయ్య

## – హర్షం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయ సంఘాలు గ్రామస్తులు



ఓజిలి (ప్రశ్న న్యూస్) విద్యార్థినీ విద్యార్థులను దాదాపు 37సంవత్సరాలకు పైగా పిల్లలకు మంచి విద్యను అందించి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దినందుకు గాను .క్రమశిక్షణతో ఉపాధ్యాయులతో మెలగడం ఆయన ప్రధానోపాధ్యాయులు ఈ గ.బాలయ్య. ఆయన చేసినసేవలను గుర్తించి జిల్లా విద్యాశాఖ, మండల విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆయన సేవలను గుర్తించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేశారు. ఆయన ప్రస్తుతం ఓజిలి మండలంలోని కురుగొండ ఎస్సీ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు. నిర్వహిస్తున్నారు.నిత్యం విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా తనదైన శైలిలో కృషిచేస్తూ ఎంతో మందిని ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నారు.అనేకమంది విద్యార్థులను, ముఖ్యంగా గిరిజన విద్యార్థుల్లో శాస్త్రీయ దక్పథం పెంచి వారిలో చదువు పట్ల ఇష్టం పెరగడానికి ఆయన విద్యార్థులను కష్టపడి విద్య నేర్పే పిల్లలను బడిలోనే ఉండేటట్లుగా వారిని మెరుగుపరిచారు.స్కూలులో ఉపాధ్యాయుడిగా విధి నిర్వహణతో పాటు పాఠశాల సమయ పాలన, విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవర్చుతూ విద్యతో ఎంత ముఖ్యమో క్రమబద్ధ జీవితం కూడా అంతే ముఖ్యమని విద్యార్థులకు నేర్పుతున్నారు. మరోవైపు తరగతి గదిలో నేర్చుకున్న పాఠానికి తగ్గట్టుగా క్షేత్రస్థాయి పరిశీలనకు తీసుకెళ్లి ప్రత్యక్షంగా విద్యార్థులకు అవగాహన కల్పిస్తుండడం విశేషం. గ్రామీణ వాతావరణంలో ఆకట్టుకునేలా, పాఠ్యాంశం ఏదైనా సులువుగా విద్యార్థులు అర్థం చేసుకునేలా బోధించడం ఈ మాస్టారు ప్రత్యేకత. విధులు పట్ల అంకితభావం, క్రమశిక్షణ ,నేర్పు ,ఓర్పు, సహనం ,నీతి నిజాయితీ ఉపాధ్యాయుడిలో నిండుగా ఉన్నందున సుదీర్ఘకాలం ఉపాధ్యాయుడు వృత్తిలో నిలదుక్కుకొని ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ఉన్నతాధికారుల మన్ననలు పొంది . నేడు ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం పట్ల మండల విద్యాశాఖ అధికారులు, మండల ఉపాధ్యాయుల సంఘాలు,యుటిఎఫ్, పి ఆర్ టి యు , ఏపీటీఎఫ్, బిటిఎఫ్ ఇతర ఉపాధ్యాయుల సంఘాల ఉపాధ్యాయులు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపి .హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సంపాదకీయం

# స్టాలిన్ వ్యాఖ్యలతో అస్త్రం, శస్త్రం

రాజకీయాల్లో మాటలే తూటాలుగా మారుతుంటాయి. వ్యాఖ్యలే అస్త్రాలవుతాయి. సమాజంపై తీవ్ర ప్రభావాన్ని చూపి రాజకీయ పార్టీల భవిష్యత్తును నిర్దేశిస్తుంటాయి. ఒక్క మాట.. సమాజంలో కోట్లాది మందిని ప్రభావితం చేస్తుంది. ద్రవిడ మున్నేట్ర కళగం (డీఎంకే) నేత ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు దేశ రాజకీయాల్లో ప్రకంపనాలు సృష్టిస్తున్నాయి. దేశంలో అత్యధిక సంఖ్యలో ఉన్న హిందువుల మనోభావాలను గాయపరిచేలా ఆయన చేసిన వ్యాఖ్యలను అధికారపక్షం ఆయుధంగా మలచుకుంది. ఏకంగా ప్రధాని తర్వాత అత్యంత శక్తివంతమైన నేతగా పేరున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా రంగంలోకి దిగి ఉదయనిధిపై కౌంటర్ అటాక్ మొదలుపెట్టారు. దాంతో దేశవ్యాప్తంగా కమలనాథులు విమర్శనాస్త్రాలతో విరుచుకుపడుతున్నారు. దేశంలోని 28 రాజకీయ పార్టీలను ఒక గొడుగు తెస్తూ ఏర్పాటు చేసిన కూటమి లో ప్రకంపనాలు మొదలయ్యాయి. ఈ వ్యాఖ్యలు తమిళనాడులో డీఎంకేకు నష్టం చేస్తాయా లేక ప్రయోజనం కల్గిస్తాయా అన్న విషయం పక్కనపెడితే.. కూటమిలోని ఇతర పార్టీలకు ఇతర రాష్ట్రాల్లో కచ్చితంగా నష్టాన్ని కల్గిస్తాయన్న ఆందోళన నేతల్లో వ్యక్తమవుతోంది.తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కుమారుడు, సినీ నటుడిగా పేరొంది ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం సృష్టిస్తున్నాయి. అవి యావత్ హిందూ సమాజాన్ని గాయపరిచేలా ఉన్నాయి. “మనం నిర్మూలించాల్సిన విషయాలు కొన్ని ఉన్నాయి. దోమలు, డెంగ్యూ జ్వరం, మలేరియా, కరోనా వంటి వాటిని కేవలం వ్యతిరేకిస్తే సరిపోదు. పూర్తిగా నిర్మూలించాల్సిందే. సనాతన ధర్మం కూడా అలాంటిదే. కేవలం వ్యతిరేకిస్తే సరిపోదు. సనాతన ధర్మాన్ని నిర్మూలించడమే మన మొదటి కర్తవ్యం కావాలి” అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు హిందూ మతంపై కరడుగట్టిన ద్వేషాన్ని బయటపెట్టాయి. దేశంలోని మెజారిటీ ప్రజానీకం అనుసరిస్తున్న మతవిశ్వాసాలను, ధర్మాన్ని నిర్మూలించాలని కోరుకుంటున్నారు. హిందూమతాన్ని, సనాతన ధర్మాన్ని ద్వేషించే ద్రవిడ మున్నేట్ర కళగం చరిత్ర రహస్యమేమీ కాదు. తమిళనాట బ్రాహ్మణ ఆధిపత్య ధోరణిని ప్రశ్నిస్తూ మొదలైన ద్రవిడ ఉద్యమం నుంచి పుట్టిన రాజకీయ పార్టీలే డీఎంకే, అన్నాడీఎంకేలు. మూల సిద్ధాంతం ఆధిపత్యాన్ని ప్రశ్నించడమే అయినప్పటికీ కాలక్రమంలో అది బ్రాహ్మణ ద్వేషంగా.. అటుపై హిందూ మత ద్వేషంగా మారిపోయింది. నాస్తిక భావజాలాన్ని ఎవరూ తప్పుబట్టకపోయినా.. కోట్లాది ప్రజల విశ్వాసాలను గేలి చేయడం, ఎగతాళి చేయడాన్ని మాత్రం తప్పుబట్టక తప్పదు. గతంలో డీఎంకే కు చెందిన ప్రముఖ నేత కనిమొళి కోట్లాది ప్రజలు ఆరాధ్య దైవం వెంకటేశ్వరస్వామిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పేదవాడిని కాపాడలేని దేవుడు మనకెందుకు అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర దుమారం రేపాయి. ఆ పార్టీ నేతలు అనేక సందర్భాల్లో, అనేక వేదికలపై హిందూ మతంపై ద్వేషాన్ని ప్రదర్శిస్తూనే వచ్చారు. దశాబ్దాలుగా ద్రవిడ వాదం ముసుగులో ఈ పార్టీ భారతదేశంలోని అతిపెద్ద మతంపై బహిరంగంగా ద్వేషాన్ని వెదజల్లుతోంది.ఉదయనిధి స్టాలిన్ ద్వేషపూరిత వ్యాఖ్యలను తప్పుబడుతూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రతిదాడి మొదలుపెట్టారు. జైపూర్‌లో ఓ ఎన్నికల సభలో ప్రసంగించిన ఆయన.. కేవలం ఉదయనిధి లేదా డీఎంకేను మాత్రమే లక్ష్యంగా చేసుకోలేదు. మొత్తం విపక్ష కూటమిని టార్గెట్ చేస్తూ విమర్శనాస్త్రాలు సంధించారు. ఓట్ల కోసం సనాతన ధర్మాన్నే అవహేళన చేస్తారా అంటూ మండిపడ్డారు. ఉదయనిధి వ్యాఖ్యలు ఆయన పార్టీకో, తమిళనాడు రాష్ట్రానికో మాత్రమే పరిమితం కాదని, అవి మొత్తం విపక్ష కూటమి తరఫునే మాట్లాడారని అన్నారు. ఇది కచ్చితంగా మారణహోమాన్ని సృష్టించి హిందువులను అంతం చేయాలన్న ప్రయత్నమే అని సూత్రీకరించారు. డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు భారతదేశ వారసత్వాన్ని, సనాతన ధర్మాన్ని కించపరుస్తున్నారని అమిత్ షా అన్నారు. 2010లో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను కూడా ఆయన గుర్తుచేశారు. హిందుత్వ సంస్థలను ఉగ్రవాద సంస్థ లష్కర్-ఏ-తోయిబాతో పోలుస్తూ వాటికంటే భయంకరమైనవి అని రాహుల్ గాంధీ అన్నారు. అలాగే సుశీల్ కుమార్ షిండే చేసిన హిందూ టెర్రర్ వ్యాఖ్యలను కూడా ఉదహరించారు. సనాతన ధర్మం దేశ ప్రజల హృదయాలను శాసిస్తోందని, మోదీ మళ్లీ గెలిస్తే దేశంలో సనాతన పాలన కొనసాగుతుందని అన్నారు. “చూస్తూ ఉండండి.. సనాతన ధర్మమే మళ్లీ గెలుస్తుంది” అంటూ వ్యాఖ్యానించారు.భారతీయ జనతా పార్టీని, దాని సైద్ధాంతిక మాతృసంస్థ ‘రాష్ట్రీయ స్వయం సేవక్’ను కాంగ్రెస్, కమ్యూనిస్టులు సహా దేశంలో అనేక రాజకీయ పార్టీలు విమర్శిస్తూ ఉంటాయి. హిందుత్వం పేరుతో బీజేపీ, ఆరెస్సెస్ దేశంలో విద్వేషాన్ని సృష్టిస్తున్నాయని, సమాజంలో విభజన తీసుకొస్తున్నాయని దుయ్యబడుతూ ఉంటాయి.

కానీ నేరుగా హిందూమత విశ్వాసాలు, సనాతన ధర్మం జోలికి వెళ్లవు. అయితే డీఎంకే నేతలు అలా కాదు. వారు నేరుగా హిందూ ధర్మం, మత విశ్వాసాలుపై నేరుగా దాడికి దిగుతుంటారు. ద్రవిడ పార్టీల సైద్ధాంతిక భావజాలం ఉన్న తమిళనాట వారికి ఓట్లు తెచ్చిపెట్టొచ్చు. లేదా కొన్ని వర్గాలను దూరం చేస్తూ ఉండొచ్చు. కానీ మిగతా రాష్ట్రాలు అలా కాదు. అదే ఇప్పుడు విపక్ష కూటమిలో పెద్ద సమస్యగా మారింది. ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలను కూటమిలోని ఇతర పార్టీలేవీ సమర్థించకపోవచ్చు. కానీ ఆ వ్యాఖ్యల ప్రభావాన్ని మాత్రం ఎదుర్కోక తప్పదు. ఇంత హిందూ ద్వేషాన్ని హిందూ సమాజంలో ఎవరూ అంగీకరించరు. బీజేపీని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని అధికారం నుంచి గద్దె దించాలన్న లక్ష్యంతో సిద్ధాంతాలను, రాజకీయ విబేధాలను పక్కనపెట్టి ఒక వేదిక మీదకు వచ్చిన రాజకీయ పార్టీలు ఉమ్మడిగా ప్రయోజనం పొందాలని ఎలాగైతే భావిస్తున్నాయో.. కూటమిలో ఒక పార్టీ చేసే తప్పిదాల కారణంగా నష్టాలను సైతం ఉమ్మడిగా ఎదుర్కోక తప్పదు. విపక్ష కూటమిలో ఇప్పుడు ఇదే అంతర్మథనం జరుగుతోంది. ఉదయనిధి వ్యాఖ్యలను తప్పుపట్టకపోతే నష్టపోతామని పలువురు నేతలు అభిప్రాయపడుతున్నారు.

ఇప్పటి వరకు నేరుగా ఎవరూ స్పందించకపోయినా.. తదుపరి కూటమి సమావేశంలో ఇదే అంశం ప్రధాన చర్చనీయాంశంగా మారనుంది.కొసమెరుపు ఏంటంటే.. అమిత్ షా కౌంటర్ అటాక్ తర్వాత కూడా ఉదయనిధి మళ్లీ మాట్లాడారు. తాను చెప్పినదాంట్లో తప్పేమీ లేదని, ఒక్క మాట కూడా వెనక్కి తీసుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. సనాతన ధర్మాన్ని నిర్మూలించడం అంటే మానవత్వాన్ని కాపాడడం, సమానత్వాన్ని నెలకొల్పడమేనని అర్థం చెప్పారు. సనాతన ధర్మం కారణంగా అణచివేతకు గురైన వర్గాల తరఫునే తాను ఈ వ్యాఖ్యలు చేశానని చెప్పుకొచ్చారు. ఉదయనిధి వ్యాఖ్యలను తండ్రి స్టాలిన్ కూడా సమర్థించారు. దీంతో ఇప్పుడు ప్రతిపక్ష నేతలు ఎలా స్పందించాలో తెలియక జుట్టు పీక్కుంటున్నాయి.

# గురువులకే గురువు

## దేశం గర్వించే వ్యక్తిగా ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్

భారతీయ సమాజం గురువుకు ఎనలేని ప్రాధాన్యత కల్పించింది. తరాలు మారినా గురుస్థానం మాత్రం మారలేదని చెప్పడానికి మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి జీవితమే ఇందుకు ఉదాహరణ.

**సర్వేపల్లి రాధాకృష్ణన్**
**ప్రధానాంశాలు:**
**సెప్టెంబరు 5న జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం**
**భారత రాష్ట్రపతి పదవికే వన్నె తెచ్చిన సర్వేపల్లి.**

మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ తల్లిదండ్రుల తర్వాత అంతటి గొప్ప స్థానాన్ని గురువుకి భారతీయ సమాజం కల్పించింది. పూర్వకాలంలో గురువులను వెదుక్కొంటూ వెళ్లి, ఆయనను ప్రసన్నం చేసుకుని సకల విద్యలను శిష్యులు నేర్చుకునేవారు. విద్యాభ్యాసం పూర్తయినంతవరకు ఆయన సహచర్యంలోనే గడిపి నిరంతరం గురువు పట్ల భక్తి శ్రద్ధలు కనబరిచేవారు. అయితే నేటి ఆధునిక కాలంలో మాత్రం గురువు అనే మాటకు నిలువెత్తు నిదర్శనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను చెప్పుకుంటారు.

తన పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలంటూ జన్మదినం రోజున శుభాకాంక్షలు చెప్పడానికి వచ్చివారిని ఉద్దేశించి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అన్నారు. తరాలు మారినా గురుస్థానం మారకూడదన్న తన ఆశయానికి అనుగుణంగా ఆ మహనీయుడు చేసిన సూచన భారతదేశ చరిత్రలో సెప్టెంబరు 5కి విశిష్ట స్థానాన్ని కల్పించింది. సకల విద్యాపారంగతుడైన రాధాకృష్ణ పండితుడ్ని స్మరించుకునే అవకాశాన్ని అందించింది. జాతి ఆర్థిక వ్యవస్థను పరిపుష్టిని కల్పించే దిశగా మంచి ఉపాధ్యాయులు ప్రముఖపాత్ర వహిస్తారు.

అందుకే ప్రజలు, తన భవిష్యత్తు మీద దేశం పెట్టదగిన అత్యంత ముఖ్యమైన పెట్టుబడుల్లో విద్య ఒకటి. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటోందనే నానుడే ఇందుకు నిదర్శనం. విద్యపై అపారమైన అనురక్తి కలిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్వయంగా అధ్యాపకుడు, విఖ్యాత దౌత్యవేత్త, పండితుడు. రెండుసార్లు భారత రాష్ట్రపతిగా సేవలందించారు. ఆయన తెలుగువాడు కావడం మనకు గర్వకారణం.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోని తిరుత్తణి గ్రామంలో 1888 సెప్టెంబరు 5 న జన్మించారు. ఓ సాధారణ తెలుగు బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన ఆయన విద్యాభ్యాసం అనేక ఒడిదొడుకుల మధ్య కొనసాగింది. కటిక పేదరికాన్ని అనుభవించిన సర్వేపల్లికి కనీసం చదువుకోవడానికి పుస్తకాలు కూడా ఉండేవి కావు. అలాంటి పరిస్థితుల్లో పుస్తకాలు కొనుక్కోగలిగిన స్థోమత ఉండి, కొనుక్కున్న వ్యక్తి ఇంటికి వెళ్లి ఆయనను ‘అయ్యా..ఒక్క కాగితం నలగకుండా నేను పుస్తకం చదువుకుంటాను. దయచేసి నాకు పుస్తకం ఇప్పించండి’ అని ప్రార్థించి పుస్తకాన్ని తెచ్చుకుని చదువుకునేవారు.పుస్తకాలు ఉన్న వ్యక్తులు తనను ఎప్పుడు రమ్మంటే అప్పుడే వెళ్లి, వాటిని తెచ్చుకుని చదివి గొప్ప తత్వవేత్త అయ్యారు. తత్వశాస్త్రంపై మక్కువతో అదే ప్రధానాంశంగా మాస్టర్స్ డిగ్రీలో ‘ది ఎథిక్స్ ఆఫ్ వేదాంత’ను థీసిస్‌గా ఎంపిక చేసుకుని 20వ ఏటనే సమర్పించిన ప్రతిభాశాలి. 21 ఏళ్లకే మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో లెక్చరర్‌గా చేరిన రాధాకృష్ణన్ ప్రతిభను గుర్తించిన మైసూరు విశ్వవిద్యాలయం ఆయనను తత్వశాస్త్ర విభాగం ప్రొఫెసర్‌గా నియమించింది. ఆ తర్వాత కలకత్తా విశ్వవిద్యాలయం, ఆంధ్ర విశ్వవిద్యాలయంలోనూ విధులు నిర్వహించారు.నాలుగు దశాబ్దాల పాటు ఉపాధ్యాయవృత్తిలో ఉండి విద్యార్థుల మధ్యనే గడిపారు. ఎదుటివారికి బోధించటం వల్ల, తన విజ్ఞానం కూడా వృద్ధి చెందుతుందని బాగా నమ్మిన వ్యక్తి. వేలాది మంది విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన ఆయన తర్కం లాంటి కష్టమైన అంశాన్ని కూడా విద్యార్థులకు సులభంగా బోధించేవారు. ఆధునిక కాలంలో విద్యార్థికీ, ఉపాధ్యాయుడికీ మధ్య సంబంధం ఎలా ఉండాలో కూడా ఆచార్య రాధాకృష్ణన్ జీవితం అనేక పాఠాలను నేర్పుతుంది. ఆచార్యుడిగా, ఉపకులపతిగా, దౌత్యవేత్తగా, స్వాతంత్ర భారతావని తొలి ఉపరాష్ట్రపతిగా, రెండో రాష్ట్రపతిగా అధిరోహించిన శిఖరాలు, ఆయన జీవితంలోని అసాధారణ కోణాలను తెలియజేస్తున్నాయి.చదువులో చురుకుగా ఉండే సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు తల్లితండ్రులు ఉపనయనం చేశారు. ఇందులో భాగంగా ఆయన చెవులకు పోగులు పెట్టారు. ఇది జరిగిన అనంతరం తను చదువుకునే ఊరికి తిరిగి నడిచి వస్తున్నారు. పరీక్షకి రుసుం చెల్లించటానికి అదే చివరి రోజు. అలా వస్తున్న రాధాకృష్ణన్ ఒక దొంగ అడ్డగించి, దాడిచేసి చెవి పోగులు లాక్కున్నాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. దీంతో హడలిపోయిన సర్వేపల్లికి ఒళ్ళునొప్పులు, జ్వరం వచ్చింది. దీంతో పరీక్ష ఫీజు విషయం మర్చిపోయి పాఠశాలకు కూడా వెళ్లకుండా నిద్రపోయారు. ఇదే సమయంలో పరీక్ష ఫీజు చెల్లించని విద్యార్థులు ఎవరైనా ఉన్నారా? అని ప్రధానోపాధ్యాయుడు పరిశీలించారు.అందులో రాధాకృష్ణన్ పేరు చూసి, “అయ్యో! చాలా బాగా చదువుకునే విద్యార్థి ఈరోజు రాకపోవడమేంటి? అని పరీక్ష రుసుం ఆయనే చెల్లించారు. ఆ తరువాత రాధాకృష్ణన్ పరీక్షల్లో తన ప్రతిభను నిరూపించుకున్నారు. ఉపాధ్యాయుడంటే ఎలా ఉండాలో చూసిన రాధాకృష్ణన్ ఈ సంఘటన తన జీవితంలో మర్చిపోలేదు. అందుకే ఒక ఉపాధ్యాయుడు ఒక వ్యక్తిని ఎంత ఎత్తుకు తీసుకెళ్లగలరో తెలుసుకుని, ఆచరించిన మహా పురుషుడు. అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన తత్వశాస్త్రవేత్త అయినా, రాష్ట్రపతి పదవిని అలంకరించినా, భారతరత్నను అందుకున్నా తన పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవం పరమ పవిత్రంగా చేయాలని కోరుకున్నారు.గురువు అంటే గు అంటే చీకటి, రువు అంటే వెలుగు నింపేవాడు.... అజ్ఞానం చీకట్లు తొలగించి, జ్ఞానజ్యోతిని వెలిగించేవాడని అర్థం. అందుకే భారతీయ పరంపర గురువుకు గొప్ప స్థానాన్ని కల్పించింది. ఆ గౌరవాన్ని నిలుపుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నేటి ఉపాధ్యాయులు సర్వేపల్లిని ఆదర్శంగా తీసుకుని, బాలలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి.

### సర్వేపల్లి ప్రత్యేకతలు..

రాధాకృష్ణన్ అద్వైత వేదాంతి. శంకరుల మాయావాదాన్ని యథాతథంగా స్వీకరించలేదు. తన సొంత భాష్యం రాశారు. ఆయన రచనలు హిందూ ధర్మానికి పునరుద్దీపన కలిగించాయి. దార్శనిక శాస్త్రాలను ఆధునిక అవసరాలకు అనుగుణంగా మలచిన ఘనత సర్వేపల్లికే దక్కుతుంది.సర్వేపల్లి గొప్ప మానవతావాది. ప్రతి మానవుడూ అతడి మతమేదైనా, సాంఘిక స్థితిగతులేమైనా పరమేశ్వరుడి రూపంలో పుట్టినవాడే అని నమ్మేవారు. ప్రతి మనిషీ ఆ ఈశ్వరుడికి ప్రియపుత్రుడిగా రాణించగల నిగూఢ శక్తులతో జన్మించినవాడేనని ఆయన అభిప్రాయం.సర్వేపల్లి దృష్టిలో మతం అంటే – శక్తి, సంపదల కోసం కాకుండా.. శాంతి కోసం, సత్యం కోసం నిత్యాన్వేషణ. మతం అనేది సర్వసంగ పరిత్యాగం, ప్రారబ్ధానికి తలొగ్గడమూ కాదు. ధీరోదాత్తంగా సాగిపోవడమే మతం.ప్రస్థాన త్రయానికి



ఆంగ్లంలో ఆధునిక దృష్టితో భాష్యం రాశారు సర్వేపల్లి. సోక్రటీస్ మొదలుకొని పాశ్చాత్య దార్శనికవేత్తల వరకు అందరి రచనలూ ఆయనకు కంఠోపాఠమే.భగవద్గీతను చదివినంత శ్రద్ధాసక్తులతో బైబిల్ చదివారు సర్వేపల్లి. ఖురాన్ ఆయనకు కొట్టిన పిండి. సూఫీ తత్వాన్నీ మథించారు.సర్వమతాలవారూ ఇతర మతాల పట్ల విశాలమైన, ఉదారమైన దృక్పథాన్ని అవలంబించాలని సర్వేపల్లి ప్రబోధించారు. ఎవరైనా ఇతర మతాలను, సంస్కృతులను విమర్శించడాన్ని ఆయన అంగీకరించేవారు కారు.మతం కాలానుగుణంగా మార్పు చెందుతుందన్న విషయం మరచిపోరాదని రాధాకృష్ణన్ అనేవారు. ఉపనిషత్తుల ఉపదేశాలు, బుద్ధుడి బోధనలు, గీతా సందేశం ప్రాతిపదికగా జాతీయ జీవనాన్ని తిరిగి నిర్మించుకోవాలని సందేశం ఇచ్చారు.సమాజంలో పండితులేగాని నిజమైన తత్వవేత్తలు కనిపించడం లేదని, సృజనాత్మకత కొరవడిందని సర్వేపల్లి ఆవేదన వ్యక్తం చేసేవారు. వారసత్వ సంపద ఎవరినీ మానసిక దాస్యానికి గురిచేయకూడదని మన మహర్షులు కూడా హితవు పలికారని.. అలా వారు నూతన సత్యాలు కనుగొనడానికి, అలాంటి పరిష్కారాలనే సూచించడానికి ఆసక్తి కనబరిచారని వివరించారు.తత్వవేత్తలుగా ప్రసిద్ధి చెందినవారెవరూ రాధాకృష్ణన్ పనిచేసినన్ని రంగాల్లో ప్రవేశించి ఉండరు. ఆయన పాలనాదక్షుడు, రాజనీతిజ్ఞుడు. అన్నింటినీ మించి.. ప్రాచ్య పాశ్చాత్య దేశాల్లో భారతీయ సంస్కృతికి ప్రతినిధిగా వ్యవహరించగలిగిన ప్రజ్ఞాధురీణుడు.తత్వశాస్త్రాన్ని వర్తమాన పరిస్థితులకు అన్వయించడమే కాకుండా ప్రపంచమంతటికీ వర్తింపజేసిన మేటి రాధాకృష్ణన్. ఆయన పర్యటించని ప్రదేశం లేదు. ఆయనను గౌరవించని స్థలం లేదు.

### సర్వేపల్లి ప్రబోధాలు..

‘మతం ఆదర్శం – ఆధ్యాత్మిక సంబంధమైన అంతర దృష్టిని పొందడం. దీనికి మార్గమే నైతిక జీవనం, ధ్యానం’ ‘తత్వవేత్త జ్ఞానాన్ని ప్రేమించేవాడేగానీ జ్ఞాని కాదు.. యాత్ర ముగించడం ముఖ్యం కాదు, యాత్ర చేయడమే ముఖ్యం’ ‘విద్యార్థి జీవితాన్ని మలిచేది గురువే’

సీనియర్ జర్నలిస్ట్ వెకటాయోగి రఘురామ్.

# గురువులకు వందనం

లోకం తెలియసని పసికూనను నేను. అంతా శూన్యంతో అడుగు పెట్టాను పాఠశాలలో. గురువులు నాకు ఆ శూన్యంలోనే సుందరమైన ప్రపంచాన్ని చూపించారు. ఆ శూన్యమే పద్మ వ్యూహం అని, అర్జునుడికి దారి తెలియని పద్మవ్యూహంలో కూడా దారిని వెతకమని రకరకాల దారులను చూపించారు. ఆపదలో నుంచి నేను సురక్షితంగా ఏలా బయటపడాల్లో కథల రూపంలో చూపించారు. జీవితంలో వచ్చే కష్టాలను ఏలా ఏదుర్కొవాలో ఫజీల్స్ లో చూపించారు. చదరంగం లాంటి జీవితంలో ఎవరిని ఏలా ఢీ కొట్టాలో ఏనుగు, గుర్రం ఒంటే సిపాయిలా ఎప్పుడు మారాలో నేర్పించారు. నా జీవితానికి నేనే రాజు నేనే మంత్రి ఎప్పుడు అవుతానో చదరంగంలో తెలికగా చూపించారు. కష్టాలు లేని మనిషి ఉండడు కానీ వాటిని ఎదుర్కొని నిలబడిన వాడే మహనుబావుడు అవుతాడు. భయపడి వెనుతిరిగితే అక్కడే మనిషిలానే చస్తావు అంటూ ఉదహరణకు ఎందరో మహానుభావుల జీవితలను నాకు చూపించారు. కన్నీలు మనిషి జీవితంలో సర్వసాధరణమైనవే అయిన అవి జీవితాన్ని ఛిదిమేస్తుంటాయి అప్పుడే తడబడకుండా నిలబడాలని నీతులు చెప్పారు. ఇంటిని దులిపే బూజు కర్రలా నీ జీవితంలోని బూజును నువ్వే దులుపుకో అన్నారు. చెడును వీడిపించి మంచిని నేర్పించారు. అందుకే కాబోలు రాయిలాంటి నన్ను మనిషిలా కాదు కాదు మంచి మనిషిలా తీర్చిదిద్దారు. శిల లాంటి నన్ను శిల్పాంగా మార్చిన మా గురువులకు వందనం పాదభివందనం. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మా గురువులకు శుభాకాంక్షలు

అమీనా కలందర్
కవయిత్రి, రచయిత్రి, జర్నలిస్ట్



# యాదాద్రి క్షేత్రం.. సొబగుల సోయగం

అద్భుత శిల్పకళా నైపుణ్యంతో యాదాద్రిలో పంచనారసింహ క్షేత్రం రూపుదిద్దుకుంటోంది. ఆధారశిల నుంచి రాజగోపురం వరకు నల్లరాతి కృష్ణ శిలలతో నిర్మాణం అవుతున్న ఏకైక ఆలయంగా చరిత్రలో నిలిచిపోనుంది. ఇప్పటికే ప్రధాన ఆలయ పనులన్నీ పూర్తి చేసుకున్న స్వయం భూక్షేత్రం.. త్వరలోనే భక్తులకు పునః దర్శనం కల్పించే దిశగా తుది మెరుగులు దిద్దుకుంటోంది. ఈ ఆలయం భక్తులకు పురాణ ప్రాశస్త్య శోభను కలిగించనుంది. కృష్ణశిలలతో ఇప్పటికే ఆలయాన్ని అంతా నిర్మించారు. ఆలయానికి నలు వైపులా భక్తులను ఆకర్షించే విధంగా రాతి విగ్రహాలను ఏర్పాటు చేశారు.

**నలు దిక్కులా రాతి విగ్రహాలు :**

లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునఃనిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. ప్రధానాలయాన్ని పురాణ ప్రాశస్త్యమైన రాతి శిలా సౌరభాలను అద్దుతున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు అడుగడుగునా ఆధ్యాత్మిక చింతన కలిగే విధంగా తీర్చిదిద్దుతున్నారు. ఇందులో భాగంగానే ప్రధానాలయ మండపానికి నలుదిక్కులా విమానాలు, ప్రాకార మండపాలపై దేవదేవుడు నృసింహుడి ఇష్టవాహనమైన గరుత్మంతుడి విగ్రహాలను, ఆ విగ్రహాలకు ఇరువైపులా సింహం, శంకుచక్ర నామాలు ఏర్పాటు చేశారు. రెండున్నర అడుగుల ఎత్తుతో గరుత్మంతుడి విగ్రహాలు, ఒకటిన్నర అడుగు ఎత్తుతో సింహపు విగ్రహాలు, శంకు, చక్ర, తిరునామాలను అమర్చారు.

**లోపలి సాలహారాల్లో విగ్రహాల బిగింపు**

ప్రధాన ఆలయ మొదటి ప్రాకారంలోని సాలహారాల్లో శ్రీత్రిదండి చినజీయర్ స్వామి సలహాలు, సూచనలతో దేవతా మూర్తుల విగ్రహాలను బిగించే ప్రక్రియను ఇటీవల పూర్తి చేశారు.

ప్రధాన ఆలయం మొదటి ప్రాకారంలో సాలహారాల్లో 93 విగ్రహాలను బిగించారు. ఇందులో ప్రధానంగా దశవతారాలు, అష్టలక్ష్మి, నృసింహస్వామి, ఆళ్వారులు, నారాయణమూర్తి వంటి విగ్రహాలను అమర్చారు.ఈ అంతర్, బాహ్య ప్రాకార మండపాల పైభాగంలోని సాలహారాల్లో విగ్రహాలను బిగించాల్సి ఉంది. సుమారు 150 విగ్రహాలు ప్రస్తుతం ఆళ్లగడ్డలో తయారు అవుతున్నాయి. వీటిని ఆలయ ప్రారంభం వరకు బిగించనున్నారు.

**రాజగోపురాల ముందు..**

ఆలయానికి నలు దిశలుగా పంచ, సప్త తల రాజగోపురాలను నిర్మించారు.

ఈ రాజగోపురాలకు ముందు భాగంలో ప్రత్యేక ఆకర్షణీయంగా రాతి విగ్రహాలను ఏర్పాటు చేశారు. తూర్పు, పడమర రాజగోపురాల ముందు భారీ ఏనుగులు, ఉత్తర, దక్షిణ రాజగోపురాల ముందు భాగాల్లో రాతితో చెక్కిన భారీ సింహం విగ్రహాలను అమర్చారు. తూర్పు రాజగోపురం నుంచి భక్తులు ఆలయంలోకి ప్రవేశించి పడమటి రాజగోపురం నుంచి బయటికి వచ్చే సమయంలో ఈ భారీ ఎనుగు విగ్రహాలు కనువిందు చేయనున్నాయి.

ఇక ఆలయానికి దక్షిణ, ఉత్తర రాజగోపురాల దిక్కుల్లో పర్యటించే సమయంలో సింహం విగ్రహాలు భక్తులను ఆధ్యాత్మిక పారావశ్యంలోకి ముంచెత్తనున్నాయి. ఆలయ సన్నిధిలోని బ్రహ్మోత్సవ మండపం, వేంచేపు మండపం, పుష్కరిణి మండపాలపై ఇప్పటికే గరుత్మంతుడి విగ్రహాలను బిగించారు.

# ముదిరాజులకు చట్టసభలో ప్రాధాన్యత కల్పించాలి

## - శేరిలింగంపల్లి ముదిరాజ్ జర్నలిస్టుల సంగం భేటీ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గం లో జర్నలిస్టులుగా పని చేస్తున్న ముదిరాజ్ జర్నలిస్టులు సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఈ సమావేశంలో శేరిలింగంపల్లి ముదిరాజ్ జర్నలిస్టులు చర్చించుకున్న తర్వాత ముదిరాజ్ జర్నలిస్టుల కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. నియమితులైన కమిటీ సభ్యుల వివరాలు సలహాదారుడు జి. శ్రీనివాస్. ముదిరాజ్. అధ్యక్షుడు పి. నరసింహులు ముదిరాజ్, ముదిరాజ్, జనరల్ సెక్రెటరీ కే. అనిల్ కుమార్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు ఏ. శంకర్ ముదిరాజ్, శివకుమార్ ముదిరాజ్, జాయింట్ సెక్రెటరీ బి. నాగరత్నం ముదిరాజ్, ప్రణయ్ ముదిరాజ్, కోశాధికారి ఆర్, సతీష్ ముదిరాజ్, కార్యనిర్వాహక కార్యదర్శి ఎల్.వెంకటేష్ ముదిరాజ్, సభ్యులు వరుణ్ ముదిరాజ్, విజయ్ ముదిరాజ్, సతీష్ ముదిరాజ్, రవిశంకర్ ముదిరాజ్, నియమితులయ్యారు అనంతరం అధ్యక్షుడు నరసింహులు ముదిరాజ్, మాట్లాడుతూ ముదిరాజ్ జర్నలిస్టుల కమిటీ ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉంది. అలాగే అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజ్లకు చట్టసభలలో ప్రాధాన్యత కల్పించకపోవడంతో చాలా బాధ కలిగించింది ముదిరాజులు అందరూ ఏకమై అన్ని రాజకీయ పార్టీలకు జనాభా ప్రతిపాదికన ప్రకారం ముదిరాజులకు చట్టసభలలో అవకాశం కల్పించాలని మా కమిటీ ద్వారా డిమాండ్ చేస్తున్నాము అలాగే శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ముదిరాజ్ భవనం కోసం కృషి చేస్తామని తెలియజేశారు.

# మహిళలు ఆర్థికస్వావలంభన సాధించాలి

## మహిళల అర్థికాభివృద్ధికి చేయూతనిస్తున్న బీఆర్ఎస్ సర్కార్

## జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్



మంథని( ప్రశ్న న్యూస్ ) మహిళలు ఆర్థికస్వావలంభన దిశగా అడుగులు వేయాలని బీఆర్ఎస్పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జిల్లాపరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గౌతమి మండల సమాఖ్య సౌజన్యంతో మంథని మండలం విలోచవరం గ్రామంలో శ్రీ పంచముఖ ఆంజనేయ సంఘ సభ్యురాలు జానగిరి శృతికి రూ. 5లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన పిండి గిర్నిని జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలు ఆర్థికాభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం,సీఎం కేసీఆర్ చేయూతనందిస్తున్నారని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకుని ఆర్థికంగా ఎదుగాలని ఆయన ఆకాంక్షించారు. గత ప్రభుత్వాలు ఏనాడు మహిళల ఆర్థికాభివృద్ధిని పట్టించుకోలేదని, మహిళల గురించి ఆలోచన చేయలేదని విమర్శించారు. ప్రతి మహిళ ప్రభుత్వం అందించే ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా అత్యవసర సమావేశం

## పాల్గొన్న సీనియర్ నాయకులు



మంథని (ప్రశ్న న్యూస్ ) టిపిసిసి ఆధ్వర్యంలో ఏఐసిసి సెక్రెటరీ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశానుసారం పెద్దపల్లి జిల్లా అత్యవసర సమీక్ష సమావేశం సోమవారం జరిగింది. ముఖ్య అతిథులుగా,మహారాష్ట్ర , కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ ఇంఛార్జి మోహన్ జోషి,జిల్లా అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు,కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో- ఆర్డినేటర్ శశిభూషణ్ కాచె,టీపిసిసి రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి జమీల్ అహ్మద్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు అక్బర్ అలీ, రాష్ట్ర కార్యదర్శి ఎండి.సర్వర్, హెచ్.ఎం.ఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్,మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్,మాజీ జిల్లా అధ్యక్షులు ఈర్ల కొమురయ్య, గోమాస శ్రీనివాస్ అనేకమంది నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా,అర్హులైన ప్రజలందరికీ ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను అమలు చేసే దిశగా సైనికుల్లా కష్టపడి శాసనసభ ఎన్నికల్లో విజయఢంకా మోగించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా పనిచేయాలని సూచించారు.

# మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన యం యస్ యస్ చైర్మన్ మైనం పల్లి



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) పాపన్నపేట, మండల పరిధిలోని యూసుఫ్ పేట గ్రామానికి చెందిన బేడ బుడగ జంగం కాలనీలో నివసిస్తున్న వడ్డెర కులానికి చెందిన యువకుడు మొక్కల స్వామీ బ్రతుకు దెరువుకు నిజామాబాద్ జిల్లాలో కూలీ పనులు చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. కాగా అక్కడ ప్రమాదవశాత్తు మరణించగా,అతని కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేనందున ఈ విషయాన్ని పాపన్నపేట మండల మాజీ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా,అందుకు స్పందించి సోమవారం నాడు బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంకిందరూ. 10000/-అందజేశారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగాల సంఘం రాష్ట్ర నాయకులు నర్సింలు(డిగ్రీ), బిఆర్ఎస్ నాయకులు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఆర్థిక సహాయం అందజేసిన మైనంపల్లి స్వచ్ఛంధ సంస్థ చైర్మన్ రోహిత్ కు కుటుంబ సభ్యులు,నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రముఖ వక్త మల్లావజ్జుల విజయానంద్ ను సన్మానించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



మంథని( ప్రశ్న న్యూస్ ) గోదావరిఖనికి చెందిన ప్రముఖ వక్త, కవి, రచయిత మల్లావజ్జుల విజయానంద్ ను మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సోమవారం ఘనంగా సత్కరించారు. మంథనిలోని ఓ ప్రైవేటు కార్యక్రమానికి విచ్చేసిన విజయానంద్ మొట్టమొదటిసారిగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి వచ్చిన సందర్భంగా మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ శాలువాతో ఘనంగా సత్కరించి ఆయన సేవలను కొనియాడినారు. విజయానంద్ ఎన్నో కార్యక్రమాల్లో తన ప్రసంగాలతో సభికులను మంత్రముగ్ధులను చేసేవారని ఆయన కొనియాడారు. అంతేగాకుండా విజయానంద్ ఒక కవిగా, రచయితగా, ప్రముఖ వక్తగా, అందరికి సుపరిచితునిగా మంచి పేరు గాంచిన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాపు, పెద్దిరాజు ప్రభాకర్, కొత్త శ్రీనివాస్, దేవళ్ల విజయ్ కుమార్, పలువురు నాయకులు ఉదరి లచ్చయ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

## అధికారులతో ఆర్డిఓ సమీక్ష సమావేశం



మంథని,( ప్రశ్న న్యూస్ ) రానున్న ఎన్నికలను సజావుగా నిర్వహించాలని మంథని ఆర్డిఓ హనుమ నాయక్ అధికారులకు తెలిపారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ హనుమ నాయక్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, టాస్క్ ఫోర్స్ గోదావరిఖని, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, గోదావరిఖని, సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్, కాటారం డివిజన్, నియోజక వర్గ ఎక్సైజ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ, శాంతి భద్రతల నిర్వహణ పై శాంతి భద్రతల విషయమై పలు సూచనలు చేశారు . ఈ సమావేశం లో శ్రీ టి.మల్లారెడ్డి అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, టాస్క్ ఫోర్స్ గోదావరిఖని, తుల శ్రీనివాస్ రావ్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, గోదావరిఖని, జి. రామ్ మోహన్ రెడ్డి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్, కాటారం, సతీష్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మంథని, కాటరం డివిజన్ సబ్ ఇన్స్పెక్టర్ లు మరియు నియోజక వర్గ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు
రానున్న ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

# అధికారులతో ఆర్డిఓ సమీక్ష సమావేశం



మంథని(, ప్రశ్న న్యూస్) రానున్న ఎన్నికలను సజావుగా నిర్వహించాలని మంథని ఆర్డిఓ హనుమ నాయక్ అధికారులకు తెలిపారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ హనుమ నాయక్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, టాస్క్ ఫోర్స్ గోదావరిఖని, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, గోదావరిఖని, సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్, కాటారం డివిజన్, నియోజక వర్గ ఎక్సైజ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ, శాంతి భద్రతల నిర్వహణ పై శాంతి భద్రతల విషయమై పలు సూచనలు చేశారు . ఈ సమావేశం లో శ్రీ టి.మల్లారెడ్డి అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, టాస్క్ ఫోర్స్ గోదావరిఖని, తుల శ్రీనివాస్ రావ్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, గోదావరిఖని, జి. రామ్ మోహన్ రెడ్డి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్, కాటారం, సతీష్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మంథని, కాటరం డివిజన్ సబ్ ఇన్స్పెక్టర్ లు మరియు నియోజక వర్గ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు

# అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయం

## - ప్రభుత్వ విప్ గాంధీ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు చెందిన వారి అభివృద్ధి కోసం పనిచేస్తుందని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. సోమవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపి నగర్ కాలనీలో స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్ పర్సన్ రాగం సుజాత నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో సొంత ఖర్చులతో నిర్మించిన అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ను చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,రాగం సుజాత యాదవ్ లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల చేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

రూ. 30 లక్షల సొంత నిధులతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం నిర్మించడం చాలా గొప్ప విషయమని, ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా రాగం సుజాత,నాగేందర్ యాదవ్ నిలిచారన్నారు. అనంతరం ఎంపీ,ఎమ్మెల్యే,కార్పొరేటర్లను జన చైతన్య ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,వార్డ్ మెంబర్లు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అధికారులతో సమీక్ష



ఎల్ బి నగర్ (ప్రశ్న న్యూస్) ఎల్ బి నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో ఎల్.బి.నగర్ సర్కిళ్ళ డిప్యూటీ కమిషనర్లచే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే మరో రెండు,మూడు రోజులు భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో అధికారుల అందరిని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే శానిటేషన్ జవాన్లు కూడా నాలల వద్ద పని చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు కూడా కరెంటు వైర్లకు అడ్డుగా ఉన్న చెట్టుకొమ్మలు కొట్టేయాలని సూచించారు. అత్యధిక వర్షపాతం ఉండడం వలన ప్రజలందరూ కూడా ఇంటి వద్దనే ఉండి అలాగే అత్యవసరమైతేనే తప్ప బయటకు రావద్దని తెలిపారు. ప్రజలు బయటకు వచ్చినప్పుడు ఎలాంటి కరెంటు స్తంభాలు ముట్టుకోకుండా,అలాగే నానిపోయినటువంటి పాడుబడిన ఇండ్లలో కానీ ఉండకుండా సురక్షితంగా ఉండాలని కోరుకుంటున్నాను. ముఖ్యంగా ఎస్.ఎన్.డి.పీ. నాలల పనులు జరుగుతున్న ప్రదేశాల్లో మట్టి కరిగి జారిపోయె అవకాశం ఉంటుంది. తద్వారా ఇబ్బందులు అయ్యే అవకాశం ఉంటుంది కావున ప్రజలు కొన్ని జాగ్రత్తలు తీసుకొని నడవాలని కోరారు. మ్యాన్ హెూల్స్ ఓపెన్ ఉంటాయి కనుక రోడ్డుపై వెళ్ళేదారులలో అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాను. ప్రభుత్వ యంత్రాంగం పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నారు. అలాగే డిఆర్ఎఫ్ బృందాలనీ కూడా ప్రతి ప్రాంతంలో అందుబాటులో ఉంచడం జరిగింది అని తెలిపారు. సమస్యలు చెప్పుకోవడానికి ప్రజలు మీకు చేసే ప్రతి ఒక్క ఫోన్ కు స్పందించాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఎల్.బి.నగర్ సర్కిళ్ళ డిప్యూటీ కమిషనర్లు దశరథ,రవీందర్ రెడ్డి,అరుణ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐదువేల లంచంతో అడ్డంగా దొరికిన ఏఎస్సై, హెడ్ కానిస్టేబుల్

## 498(%ా%) లో పేరు తప్పిస్తే ఐదు వేలు డిమాండ్

## మహిళా ఏఎస్సై.హెూం గార్డు ఫిర్యాదుతో వెలుగు చూసిన నిజాలు.

## బిత్తరపోయిన ఏసిబి అధికారులు.

## మానసికంగా పలు మార్లు ఇబ్బందులకు గురి చేసిన మహిళా పోలీసులు.



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ పోలీసు శాఖలో హెూం గార్డు ఉద్యోగం చేసుకుంటూ బతుకు జీవుడా అంటూపొంటపోసుకుంటున్న వ్యక్తి కిఇంట్లో నరకం చూపిస్తుంది కట్టుకున్న భార్య. చేసేది ఏమీ లేక పలు మార్లు నచ్చజెప్పినామొండితనంతో వ్యవహరిస్తు కుటుంబాన్ని రోడ్డున వేసిందనిఆవేదనతో తన బాధనిమనసులోనే దాచుకుని ఉండేవాడు యనమల రాము . అతను కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్ లోవిధులు నిర్వహిస్తున్నారు. ఇక అసలు విషయానికి వస్తే కట్టుకున్న భార్య అర్థంచేసుకోకఅయివాళ్ల సహాయంతో రాముపై సరూర్ నగర్ మహిళా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. భార్య ఫిర్యాదు తో సరూర్ నగర్ మహిళా పోలీస్ స్టేషన్ఏఎస్సై సరళ వరకట్నం కేసులోరాముని ఏ వన్ గా పేర్కొంటూ (498 ఏ) , మహిళా పోలీస్ స్టేషన్ ఏఎస్సై సరళ ప్రతి కేసు విషయం లో దురుసుగాప్రవర్తించడమే కాకుండా , గతంలో పలువురు పట్ల ఇబ్బందులకు గురి చేసినట్లు సమాచారం. అదిగాక ఏఎస్సై సరళ, హెడ్ కానిస్టేబుల్ నరసింహ రాము కుపలు మార్లు ఫోన్ ద్వారా నీపైకేసు నమోదు అయింది. వరకట్నం కేసంటూ స్టేషన్ కి రావాలంటూ సమాచారం అందించారు. తీర రాము సరూర్ నగర్ మహిళా పోలీస్ స్టేషన్ కి వెళ్లిమేడమ్ నేను కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్లో హెూం గార్డుఉద్యో గం చేస్తున్నాను. నా భార్యఅర్థంచేసుకోక ఇంటి గుట్టు బయట పెడుతూ, నాతో నిత్యం గొడవే. పాపం రాము మాటలు రామాయణం లా స్టోరీ లు వద్దు నీపేరు తప్పించాలి అంటే, నీపై నమోదైన కేసులో పేరును తొలగించడానికి ఉన్నతాధికారులకు నివేదిక అందించాలని దానికి ఓ ఐదు వేల రూపాయలు సమర్పించుకో అంటూ ఉచిత సలహా ఇచ్చారు అధికారులు. మహిళ పోలీస్ స్టేషన్ ఏఎస్సై సరళ హెడ్ కానిస్టేబుల్ నరసింహ వారి విధులు సక్రమంగా నిర్వర్తించకుండా లంచం అడగడంతో పాపం చేసేది ఏమీ లేక హెూం గార్డు రాము ఏసిబి అధికారులను ఆశ్రయించి అధికారులకు తనబాధని వెల్లడించారు. విషయంవిని, ఫిర్యాదు స్వీకరించిన ఏసిబి అధికారులు వారి ప్రణాళిక ప్రకారం రాముకు తెల్లటి కవర్లో ఐదు వేల రూపాయలు నగదు పెట్టి అందజేశారు. ఏసిబి అధికారుల సూచనల మేరకు ఏఎస్సై సరళ, హెడ్ కానిస్టేబుల్ నరసింహ కి ఐదు వేల రూపాయలు కవర్ అందజేస్తున్న సమయంలో ఏసిబి అధికారులు రెడ్ హ్యాండ్ గాఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. లంచం తీసుకున్న ఇరువురిపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ఏ గవర్నమెంట్ శాఖ ఉద్యోగైన తమ విధులను సక్రమంగా నిర్వహించకుండా సామాన్యులను ఇబ్బందులకు గురి చేసి,లంచం డిమాండ్ చేస్తే భయపడకుండా వేంటనే ఏసిబి అధికారులు కేటాయించిన టోల్ ఫ్రీ నెంబర్ (1064)కి సమాచారం ఇవ్వాలని, అలాగే విషయం వెల్లడించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతా మని ఏసిబి అధికారులు పేర్కొన్నారు.

# ప్రజావాణి సమస్యలు సత్వరమే పరిష్కరించాలి



జగిత్యాల్ (ప్రశ్న న్యూస్) ప్రజావాణి సమస్యలు సత్వరమే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమస్యలపై జిల్లా కలెక్టర్ కు స్వయంగా దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో నేమ్ బోర్డ్స్ సాధారణంగా తెలుగు, ఇంగ్లీషులలో వివిధ శాఖల అధికారులు తయారు చేయించి నేమ్ బోర్డ్స్ పెట్టుకుంటారని ఇందులో భాగంగానే ఉర్దూ భాష కూడా ప్రాధాన్యత కనబడే విధంగా చూడాలన్నారు. ప్రజలకు సంబంధించిన సమస్యలు పరిష్కార వేదిక ప్రజావాణి ఏర్పాటు చేసినట్లు వివిధ సమస్యలపై దరఖాస్తులు వచ్చాయని, సంబంధిత అధికారులు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని, లేనిచో వాటిని ఎందుకు పరిష్కరించలేము దరఖాస్తుదారునికి అర్థమయ్యేలా చెప్పాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆయా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ , అదనపు కలెక్టర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక వికాసం

- ఇకపై క్రీడాకారులకు, క్రీడా సంస్థలకూ సేవా పురస్కారాలు : ఆర్డీఓ
- విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలి : డీఎస్పీ
- గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే -వైజీఎస్బీఏ లక్ష్యం : చేవూరు





నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) క్రీడలతో శారీరక ధారుఢ్యంతోపాటు మానసిక వికాసం కలుగుతుందని ఆర్డీఓ ఎం. కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం గూడూరు పట్టణంలోని హెచ్ డీ ఎరీనా షటిల్ బాడ్మింటన్ ఇండోర్ స్టేడియంలో ది యంగ్ గూడూర్ షటిల్ బాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి షటిల్ క్రీడా పోటీల ముగింపు సమావేశంలో బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీఓ, డీఎస్పీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ క్రీడలతో శారీరక ధారుఢ్యంతోపాటు మానసిక వికాసం కలుగుతుందన్నారు. చిన్న తనం నుండి ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడలో రాణించాలన్నారు. క్రీడల అభివృద్ధికి పాటుపడుతున్న వైజీఎస్బీఏ సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. ఇకపై క్రీడలలో రాణించిన వారికి, వివిధ క్రీడల అభివృద్ధికి దోహదపడుతున్న సంస్థలకు సేవా పురస్కారాలు అందిస్తామని సభికుల కరతాళ ధ్వనుల నడుమ ప్రకటించారు. డీఎస్పీ ఎం. సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గూడూరు పట్టణంలో క్రీడా వాతావరణం ఉందన్నారు. క్రీడలతో విద్యార్థులలో క్రమశిక్షణ అలవడుతుందన్నారు. జీవితంలో ఎటువంటి క్లిష్ట సమస్యలు ఎదురైనా ఎదుర్కొనే సత్తా కేవలం క్రీడాకారులకే ఉంటుందన్నారు. విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. వైజీఎస్బీఏ గౌరవాధ్యక్షులు చేవూరు విజయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వైజీఎస్బీఏ గత 12 ఏళ్లుగా షటిల్ క్రీడాభివృద్ధికి విశేష కృషి చేస్తోందన్నారు.

ప్రతి ఏడాది చిన్న పట్టణమైన గూడూరులో జాతీయ స్థాయి షటిల్ క్రీడా పోటీలను నిర్వహిస్తూ షటిల్ క్రీడ అభివృద్ధికి దోహదపడుతున్నామన్నారు. వైజీఎస్బీఏ గౌరవ సలహాదారు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ వైజీఎస్బీఏ 12వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. క్రీడాకారులు గెలుపోటములను దృష్టిలో ఉంచకుండా క్రీడా స్ఫూర్తితో మెలగాలని సూచించారు. వైజీఎస్బీఏ అధ్యక్షులు షేక్. జమాలుల్లా మాట్లాడుతూ ఆర్డీఓ సేవలు వెలకట్టలేమన్నారు. టోర్నమెంట్ ప్రైజ్ మనీకి ఆయన చేసిన సహకారం మరువలేనిదన్నారు. అలాగే షటిల్ టోర్నమెంట్ సూపర్ సక్సెస్ కు సహకరించిన దాతలకు, వైజీఎస్బీఏ సభ్యులకు, మూడు రోజులపాటు క్రీడా పోటీల నిర్వహణకు వేదిక అందించిన హెచ్ డీ ఎరీనా ఇండోర్ స్టేడియం నిర్వాహకులు దీపు, హర్షలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం క్రీడాపోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు అతిథుల చేతుల మీదుగా షీల్డులు, నగదు బహుమతులు అందించారు. అనంతరం అతిథులు, దాతలకు శాలువాలు, మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఎం. కిరణ్ కుమార్, డీఎస్పీ ఎం. సూర్యనారాయణ రెడ్డి, వైజీఎస్బీఏ గౌరవాధ్యక్షులు చేవూరు విజయ్ మోహన్ రెడ్డి, గౌరవ సలహాదారు షేక్. రియాజ్ అహ్మద్, హెూటల్ మహేంద్ర ఎలైట్ అధినేత కోట రామారావు, ఐతా శ్రీహరి, సోమిశెట్టి చెంచురామయ్య, ఎస్వీఎస్బీసీ అధ్యక్షులు తాళంకి సురేష్, వైజీఎస్బీఏ అధ్యక్షుడు షేక్ జమాలుల్లా, ప్రధాన కార్యదర్శి గిరిబాబు, ఉపాధ్యక్షులు షేక్. అబ్దుల్ కలాం, కార్యదర్శులు, సభ్యులు కోదండపాణి, వల్లూరు రమేష్, ఇంతియాజ్, సునీల్, సాధిక్, మల్లి, మురళీ, స్టేడియం నిర్వాహకులు హర్ష వర్ధన్ రెడ్డి, జెడ్పీ బాలుర, బాలికల పాఠశాలలు, ప్రయివేటు పాఠశాలల పీఈటీలు, వైజీఎస్బీఏ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# బోడులో ఎంపిపి భర్త భూబాధితుల గోస

**భూబకాసురుడిపై మరొక పిర్యాదు**

**ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్న భూక్య సైదులు అక్రమాలు**






భద్రాద్రి బ్యూరో (ప్రశ్న న్యూస్) అధికారపార్టీ ఎంపిపి భర్తపై తవ్విన కొద్దీ అక్రమాలు అనేకంగా వెలుగు చూస్తున్న సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం బోడులో చోటుచేసుకుంది. ఎంపిపి భూక్య రాధ , భూక్య సైదులు అరాచకాలపై బాధితులు ఒక్కొక్కరుగా రోడ్డున పడుతున్నారు. అధికార పార్టీ ముసుగులో గ్రామీణ ప్రజలకు మాయమాటలు నమ్మబలికి పోడు పట్టాలు ఇప్పిస్తానని అమాయకులను మోసం చేసి పోడు భూమిని ఆక్రమించిన సంఘటనపై బాధితులు జిల్లా కలెక్టర్ ని కలిసి గతంలో పిర్యాదు చేశారు. ఇప్పుడు మరొక బాధితుడు జిల్లా కలెక్టర్ ని కలిసి టేకులపల్లి ఎంపిపి భూక్య రాధ, భూక్య సైదులుపై పిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం బోడు గ్రామానికి చెందిన మాదే సంజీవ అనే రైతుకు గల సాగు భూమి ఆర్ఓఎఫ్ఆర్ 022100138580 నెంబర్ లో గల వారసత్వం హక్కు ద్వారా అందిన భూమిని స్థానిక ప్రజాప్రతినిధి ఎంపిపి భూక్య రాధ, ఆమె భర్త భూక్య సైదులు కబ్జా చేస్తున్నారని ఆరోపిస్తూ గ్రీవెన్స్ లో పిర్యాదు చేసారు. తను వేసిన పంటను పలుమార్లు ధ్వంసం చేసి నష్టపరిచారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమ హక్కుగల భూమి ఎంపిపి కె ఇవ్వాలని బెదిరింపులకు పాల్పడుతున్నరని తెలిపారు. సాగు భూమిలో మొక్క జొన్న పంట వేస్తే దానిని ధ్వంసం చేసారని 2022 సంవత్సరంలో జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేసినందుకు తనపై దాడి చేసి చంపేస్తానని బెదిరించిన సంఘటనలు ఉన్నాయని అన్నారు. తన కుటుంబానికి జీవనాధారం అయిన సాగు భూమిని కబ్జా చేస్తూ తనపై దాడి చేసిన భూక్య రాధ , భూక్య సైదులుపై చట్టపరమైన చర్యలు తీసుకొని తన హక్కుగల భూమిని తమకు చెందేలా చూడాలని జిల్లా కలెక్టర్ ని కోరామన్నారు. స్థానిక మండల అధికారులు, పోలీస్ అధికారుల కార్యాలయాల చుట్టూ తిరగలేక పోతున్నామని అక్కడి అధికార యంత్రాంగం అంతా ఎంపిపికె సపోర్ట్ గా ఉంటున్నారని భూకబ్జా విషయంలో జిల్లా కలెక్టర్ దగ్గర ఉండి తన హక్కు గల భూమిపై సర్వే నిర్వహించి ఇప్పించాలని జిల్లా కలెక్టర్ ను వేడుకున్నట్లు తెలిపారు.

# ఇళ్ల పట్టాలున్నా అధికారులు కూల్చివేయడం దారుణం

**జీవో నెం. 59లో దరఖాస్తు చేసుకోవడమే తప్పా?**

**ముందు గాజులరామారంలో అక్రమ నిర్మాణాలు కూల్చండి**

**ప్రజావాణిలో అధికారులను ప్రశ్నించిన సీపీఐ నాయకులు**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) జీవో నెం. 59 క్రింద దరఖాస్తు చేసుకున్న వారికి గతంలో ఇళ్ల పట్టాలున్నా కూడా వారు రెగ్యులరైజ్ కోసం డబ్బులు చెల్లించే స్తోమత లేకపోవడంతో రెవెన్యూ అధికారులు కూల్చివేతలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, దీనికి ముందు గాజులరామారంలో పట్టపగలే ప్రభుత్వ భూముల్లో కబ్జాదారులకు దర్జాగా అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని, దీనిని రెవెన్యూ అధికారులు ఎందుకు అడ్డుకోవడం లేదని సీపీఐ నియోజకవర్గ నాయకులు ప్రశ్నించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణిలో సంబంధిత అధికారులతో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, బాచుపల్లి మండల కార్యదర్శి శ్రీనివాస్‌లు ఒక వినతిపత్రం అందజేసి వెంటనే కూల్చివేతలను ఆపివేసి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. స్వయంగా మున్సిపల్ శాఖ ధాన కార్యదర్శి గాజులరామారంలో అక్రమంగా వెలిసిన 2500 ఇండ్లను కూల్చివెయ్యమంటే కూల్చివెయ్యని అధికారులు, నేడు జీఓ 59లో దరఖాస్తు చేసుకున్న వారికి గతంలో ఇచ్చిన పట్టాలు ఉన్నప్పటికీ, వారు గత 15 సంవత్సరాలుగా టాక్స్ చెల్లిస్తున్నపటికి డబ్బులు కట్టలేదని అధికారులు కూల్చేవేస్తామని బెదిరించడం ఏ చట్టప్రకారం ఉందని అధికారులను ప్రశ్నించారు. ఒకే సర్వే నంబర్లో ఉన్న ఇండ్లకు ఒకే విధంగా రుసుం విధించాలి కానీ ఒక్కొక్కరికి వేరువేరుగా రూ. 10 లక్షల వ్యత్యాసం ఉండటం చూస్తుంటే అధికారులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థమవుతుందన్నారు.

రేకులు ఉన్న ఇళ్లకు రూ. 19 లక్షలు వేసి, 2 అంతస్తుల బిల్డింగ్ ఉన్నవాటికి రూ. 3 లక్షలు వెయ్యడం ఏమిటని, అధికారులు నిద్రపోయి పనిచేస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములు వందల ఎకరాలు కబ్జాలకు గురవుతుంటే మాత్రం పట్టించుకోకుండా ఉండటం, మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి స్వయంగా గాజులరామారం సర్వే నెంబర్ 326, 329, 342, 308 లలో వెలిసిన అక్రమ నిర్మాణాలు కూల్చివేయమని ఆదేశాలిస్తే పూర్తిగా ఎందుకు కూల్చివేయడం లేదని, ముందు ఆ అక్రమ కట్టడాలను కూల్చివేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులు ఎన్నికల్లో అందరికి పట్టాలు ఇప్పిస్తామని, రెండు పడకల గదులు ఇప్పిస్తామని చెప్పి ఇప్పుడు వారు కష్టాల్లో ఉంటే మాత్రం పట్టించుకోవడం లేదని, ప్రజాప్రతినిధులు తమ పదవులు కాపాడుకోవడం కోసం, డబ్బులు సంపాదించుకోవడంలో మునిగిపోయారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు వి.శ్రీనివాస్, ప్రభాకర్, ఇమామ్, గట్టయ్య, జగన్, చంద్రమోహన్, ప్రకాష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నాలా ప్రవాహానికి అడ్డుగా మరుగుదొడ్లు

**వర్షం వస్తే చాలు భరత్ నగర్ లో**

**ఇండ్లన్నీ జలమయం**

**హెచ్ఎంఆర్ఎల్ ఎండి దృష్టికి**

**తీసుకెళ్లిన ప్రజా ప్రశ్న దినపత్రిక ఎడిటర్**





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) భరత్ నగర్ నాలా కు అడ్డుగా మరుగుదొడ్లు ఏర్పాటు చేయడంతో వర్షం వచ్చినప్పుడు నాలా జామ్ అయ్యి మురుగు నీరు ఇండ్లలోకి ప్రవేశిస్తుందని స్థానికుల ఫిర్యాదుతో స్పందించిన హెచ్ ఏం ఆర్ ఎల్ ఎండి ఎన్ వి ఎస్ ఎస్ రెడ్డి ఇంజనీరింగ్ అధికారులను పరిశీలన కోసం పంపించారు. సమస్యను పూర్తిగా పరిశీలించిన ఇంజనీరింగ్ అధికారులు ఎండికి రిపోర్ట్ ఫైల్ పంపిస్తామని సమస్యను తీరుస్తామని తెలిపారు.

## జగిత్యాల జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు



జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ జగిత్యాల్ (ప్రశ్న న్యూస్) జగిత్యాల్ జిల్లా పరిధిలో 22 (1) (ఏ )నుండి (ఎఫ్ ) మరియు 22 (2) (ఏ) %఑% ( బి) %఑% సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76 యాక్టు తేది 01-09-2023 నుండి 30-09-2023 వరకు అమలులో వుంటుంది అని జగిత్యాల్ జిల్లా ఎస్పీ భాస్కర్ తెలిపారు. జిల్లా పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదన్నారు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలన్నారు. వివిధ కారణాలచే ర్యాలీలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురి చేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## వేమురెడ్డి ప్రభాకర్ రెడ్డినీ కలిసిన హిందూ ధర్మ ప్రచారం సభ్యులు



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) తిరుమల తిరుపతి దేవస్థానములు ఉమ్మడి నెల్లూరు జిల్లా హిందూ ధర్మ ప్రచార పరిషత్ మండలి సభ్యులు నెల్లూరు రాజ్యసభ సభ్యులు వేమురెడ్డి ప్రభాకర్ రెడ్డినీ మాగుంట లేఔట్ వద్ద వారి స్వగృహం లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకేని అందజేసిన టిటిడి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ సలహా సభ్యులు.అనంతరం రాజ్యసభ సభ్యులు వేమురెడ్డి ప్రభాకర్ రెడ్డి కి ధార్మిక సమస్యలు వివరించగా నేనున్నానంటూ దైవ కార్యక్రమ సేవలో వెనకడుగు వేయకండి అంటూ భరోసా ఇచ్చారు. తదుపరి టిటిడి బోర్డు మెంబర్ మరియు టీటీడీ ఢిల్లీ లోకల్ అడ్వైజర్ కౌన్సిల్ చైర్మన్ ప్రశాంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి హిందూ ధర్మ ప్రచార సలహా సభ్యుల ధార్మిక విశేషాలు చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీటీడీ దేవస్థానం హిందూ ధర్మ ప్రచారం పరిషత్ సలహా మండల సభ్యులు.జిల్లా కోఆర్డినేటర్ స్వామి నాయక్ ,సివి సుబ్రహ్మణ్యం, వేమురెడ్డి సనత్ కుమార్ రెడ్డి సాదేపల్లి, రవికుమార్ ,మిర్యాలవెంకటరమణయ్య, నెల్లూరు.జయరామయ్య, దగ్గొలు.సురేంద్రబాబు.నన్నం రఘు.గంపాల హేమచంద్ .దార్ల వెంకటయ్య ,పర్వతాల వెంకటేశ్వర్లు, జడ్డా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బంజారా మహిల పై అఘాత్యనికి పాల్పడిన ఎంపీడీవో నటరాజు



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా కలెక్టర్ హనుమంతు ని(ఏ.ఐ.బి.యాస్. యస్) జిల్లా అధ్యక్షులు రామవత్ మోహన్ నాయక్ జిల్లా బంజారా నాయకులు,బంగారు సాయిలు ఆధ్వర్యంలో ధర్పల్లి మండలానికి చెందినటువంటి బంజారా మహిళపై అఘాయిత్యానికి పాల్పడినటువంటి జక్రాన్ పల్లి ఎంపీడీవో నటరాజు ని వెంటనే విధుల నుంచి సస్పెండ్ చేసి అరెస్టు చేసి రిమాండ్ కు పంపాలని బంజారా నాయకుల ఆధ్వర్యంలో కలక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు ను కోరడం జరిగింది.

## మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీ పట్టా ప్రధానం



శ్రీశైలం (ప్రశ్న న్యూస్) పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం చరిత్ర, సంస్కృతి, పురావస్తు శాస్త్ర పీఠంలో ప్రకాశం జిల్లాలోని చారిత్రక పర్యాటక ప్రదేశాలు- పరిశీలలి అనే అంశం మీద ఎంఫిల్ పరిశోధన చేసినందుకుగాను తమ్మడపల్లికి చెందిన పుప్పాల పెద్దన్న,జయమ్మ కుమారుడు పుప్పాల ఏసురాజుకు 'మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీ పట్టాను విశ్వవిద్యాలయం ప్రధానం చేసింది. ఈ మేరకు డిగ్రీ పట్టాను చరిత్ర, సంస్కృతి, పురావస్తు శాస్త్ర పీఠం శ్రీశైలం ప్రాంగణం ఇన్చార్జి పీఠాధిపతి డాక్టర్ ముసుగు శ్రీనివాసరావు అందజేశారు. ఈ పరిశోధనలోప్రకాశం జిల్లాలో ప్రాచుర్యం పొందిన చీమకుర్తి గ్రానైట్,ఒంగోలు లోని పాకాల బీచ్, ఒంగోలులో దసరా నవరాత్రులలో జరిగే కళరాల ఉత్సవం,మార్కాపురం చెన్నకేశవ స్వామి దేవాలయం, త్రిపురాంతకం బాలత్రిపుర సుందరి దేవాలయం,భైరవ కోన,వెంకటాద్రిపాలెం లక్ష్మీచెన్నకేశవ స్వామి దేవాలయం,కంభం చెరువు, నల్లమల అడవులలో కొలువైన వున్న పాలంక క్షేత్రం,చందవరం బౌద్ధరామాలు,ఒంగోలు జాతి గిత్తలు, మొదలైన వాటి యొక్క ప్రాముఖ్యతని ఎంతో చక్కగా విశ్లేషించారు. ఈ పరిశోధన విశ్రాంత పర్యవేక్షకులుగా ఆచార్య చెన్నారెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా శ్రీశైల ప్రాంగణం పీఠాధిపతి డాక్టర్ ముసుగు శ్రీనివాసరావు, బోధనా సిబ్బంది ఇ,శోభన్ బాబు,డి. విశ్వనాథ శాస్త్రి బోధ నేతర సిబ్బంది సి.రమేష్ బాబు,మురళీధర్ రెడ్డి,పీహెచ్ డి,ఎంఫీల్ పరిశోధక విద్యార్థులు, ఎం. ఏ విద్యార్థులు, నాలుగవ తరగతి సిబ్బంది ఏసురాజు ని అభినందించారు.

# ముందే టిక్కెట్లు ప్రకటించడం భారంగా మారిందా.?

అంటే ఖర్చే తడిసిమోపెడవుతుందని ఆవేదన చెందుతున్నారు.

### అలుగుతున్న ద్వితీయ శ్రేణి నేతలు - కోరికలు తీర్చలేక తంటాలు

ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలకు ఎన్నికల సమయం అంటే పండగే. వారి కోరికలను అభ్యర్థులు తీర్చాల్సిందే. ఏ మాత్రం కటువుగా మాట్లాడినా, వారు 'అడిగిన దానికి నో చెప్పినా' అలకపాన్పు ఎక్కుతారామోనన్న భయం వెంటాడుతోంది. టిక్కెట్ దక్కిందనే ఆనందం కంటే ఇప్పటి నుంచి పెట్టాల్సిన ఖర్చు చూస్తేనే నీరసం వస్తోందని నేతలు మథనపడుతున్నారు. జాబితా వచ్చి నెలరోజులు కాకముందే చోటా మోటా నేతలు, కార్యకర్తలను కాపాడుకునేందుకు, ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు నానా తిప్పలు పడాల్సి వస్తుంటే ఈ నెలతో పాటు అక్టోబరు, నవంబరు నెలల్లో పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఊహించుకోవటానికే కష్టంగా ఉందని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి.

### పండగ సీజన్ కావడంతో ఇక ఊరూవాడా విరాళాలు పంచాల్సిందే

వరసగా వినాయక చవితి, బతుకమ్మ, దసరా, దీపావళి పండుగలు వస్తున్నాయి. వినాయక చవితి సందర్భంగా నియోజకవర్గాల్లోని ప్రతీ ఊరుకి గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. పూజలు, ఊరేగింపులు, భజనల కోసం అధిక మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇదే ఇప్పుడు వారిని మరింత కలవరపాటుకు గురి చేస్తోంది. 'ఎన్నికలు అయిపోయేంత వరకూ కార్యకర్తలు, నాయకులను చంటి పాపల్లా చూసుకోవాలి. ఏ ఒక్కరినీ చేజార్చుకోవద్దు. ఇగోలు, ప్రెస్టేజీలన్నింటినీ పక్కన పెట్టండి. అవసరమైతే మీకు వ్యతిరేకంగా ఉన్న వారి కడుపులో తలకాయపెట్టి మరీ బతిమాలుకోండి' అంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అభ్యర్థులకు మొదటి నుంచీ చెబుతా వస్తున్నారు. దీన్ని పాటించడానికి కోట్లు ఖర్చు పెట్టుకోవాల్సి వస్తుందన్న ఆవేదనకు గురవుతున్నారు.

# దేశం కోసం అవిశ్రాంత శ్రామికుడు

కార్యాలయం ప్రధాని మోదీ 2014 నుంచి ఒక్క సెలవు కూడా తీసుకోలేదని వెల్లడించింది.ప్రఫుల్ పి సర్దా అడిగిన మరో ప్రశ్నకూ పీఎంవో సమాధానం ఇచ్చింది. పీఎం మోదీ ప్రధానిగా ఇప్పటి వరకు ఎన్ని కార్యక్రమాలు హాజరు అయ్యారని అడగ్గా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. 2014 నుంచి భారత దేశంతో పాటు విదేశాల్లో కలిపి ఇప్పటి వరకు 3 వేల కార్యక్రమాల్లో పాల్గొన్నారని పీఎంవో వెల్లడించింది. ఈ మేరకు ఆర్టీఐ చట్టం కింద అడిగిన ప్రశ్నలకు పీఎంవో సమాధానం ఇవ్వగా ఆ సమాధానం కాపీని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ ట్విట్టర్ లో పోస్టు చేశారు. 'మై పీఎం, మై ప్రైడ్'(నా ప్రధాని, నాకు గర్వకారణం) అని ఆ పోస్టులో రాసుకొచ్చారు. విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంర్ ఇటీవల ప్రధాన మంత్రి ఎలా పని చేస్తారు అనే దానిపై మాట్లాడారు. ఇటీవల బ్యాంకాక్ లో భారతీయ కమ్యూనిటీ సభ్యులతో సమావేశమైన జైశంకర్ ప్రధాని పనితీరు గురించి చెప్పుకొచ్చారు. ఇలాంటి కాలంలో ప్రధాని మోదీ వంటి వ్యక్తిని కలిగి ఉండటం భారతదేశ అదృష్టమని భావిస్తున్నట్లు చెప్పారు. ఆయన మంత్రివర్గంలో సభ్యుడిని కాబట్టి ఈ విషయాన్ని చెప్పడం లేదని కూడా అన్నారు.

# తెలంగాణ బీజేపీలో టిక్కెట్ సీజన్

అవకాశాన్ని కల్పించింది. అయితే పూర్తి వివరాలను వెల్లడించాల్సి ఉంటుంది. ప్రస్తుతం పార్టీలో ఏదైనా పదవిలో కొనసాగితే వాటి వివరాలతో పాటు సోషల్ మీడియా అకౌంట్ల సమాచారం కూడా కోరింది. దరఖాస్తు ప్రత్యేక ఫారంను మొత్తం నాలుగు విభాగాలుగా రూపొందించిన రాష్ట్ర నాయకత్వం మొదటి విభాగంలో వ్యక్తి బయోడేటా, చేసిన రాజకీయ కార్యక్రమలను అడుగుతోంది. ఇక రెండో విభాగంలో గతంలో పోటీ చేసిన ఎంపీ, ఎమ్మెల్యే, స్థానిక సంస్థలు వివరాలు అందులో వచ్చిన ఓట్లను ప్రశ్నిస్తుంది. మూడో ప్రస్తుతం పార్టీలో నిర్వహిస్తున్న బాధ్యతలను అడుగుతుంది. చివరి నాలుగో విభాగంలో ఏమైన క్రిమినల్ కేసులు ఉంటే వాటి వివరాలు, శిక్షపడిన కేసులు వివరంగా పొందుపరచాలని కోరుతోంది.

### మూడు దశల్లో వడపోత తర్వాత టిక్కెట్ ఖరారు

టిక్కెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను మూడు దశలో వడపోత చేపట్టనున్నారు. జిల్లా, రాష్ట్ర, కేంద్ర పార్టీ స్థాయిలో స్క్రీనింగ్ చేపట్టనున్నారు. ఆశావహుల నుంచి అప్లికేషన్లు తీసుకున్న తరువాత నియోజకవర్గాలవారీగా వచ్చిన అప్లికేషన్లను రాష్ట్ర నేతలు పరిశీలిస్తారు. ఇందుకోసం ప్రత్యేకంగా సీనియర్ నేతలతో కమిటీ ఏర్పాటు చేయనున్నారు. అనంతరం ఒక్కో నియోజకవర్గానికి ముగ్గురు పేర్లను ఫైనల్ చేసి హైకమాండ్ కు పంపిస్తారు. రంగారెడ్డి, హైదరాబాద్ తో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి ఒక్కో సీటుకు భారీగా అప్లికేషన్లు వచ్చే అవకాశం ఉందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. పార్టీలో చేరికలు కూడా పెద్దగా లేకపోడంతో దరఖాస్తు చేసుకునే వారికే ఎక్కువగా అవకాశాలులభిస్తాయన్న అంచనా ఉంది.

### బీజేపీకి ఎంత నమ్మకంగా పని చేశారో కూడా చెప్పాల్సి ఉంటుంది

దరఖాస్తు ఫామ్‌లో టిక్కెట్ కోరుకునే అభ్యర్థులు తమపై ఉన్న క్రిమినల్ కేసుల వివరాలు కూడా వెల్లడించాలని కోరింది. అభ్యర్థిపై క్రిమినల్ కేసుల వివరాలు, ఒకవేళ శిక్ష పడి ఉండే వాటి వివరాలు తెలపాలని కోరారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వం నెంబర్‌తో పాటు ఏ సంవత్సరంలో పార్టీలో చేరారు, రాజకీయంగా చేపట్టిన కార్యక్రమాల వివరాలు ఏంటి.? గతంలో ఎన్నికల్లో పోటీ చేస్తే వాటి వివరాలతో పాటు ఫలితాలు తెలపాల్సి ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ అప్లికేషన్ కు యాభైవేల ఫీజు పెట్టింది. కానీ బీజేపీ అలాంటి ఫీజులేమీ పెట్టలేదని తెలుస్తోంది.

# విద్యుత్ ఛార్జీలు నియంత్రిస్తాం

తమ సమస్యలు పరిష్కరించాలంటూ ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదని మొరపెట్టుకున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం పరిధిలో చాలా మంది ఆక్వా రంగంపై ఆధారపడి బతుకుతున్నట్లు గ్రామస్థులు చెప్పుకొచ్చారు. ఆక్వా రైతులు అందరికీ విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని, కోలమూరులో 33 కేవీ సబ్ స్టేషన్ ఉన్నా అధిక విద్యుత్ కోతలతో సతమతం అవుతున్నట్లు వెల్లడించారు. విద్యుత్ కోతల సమస్యతో రొయ్యలు డీఓ సమస్యతో చనిపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. లో ఓల్టేజీ ఉండటంతో ఇళ్లలోని విద్యుత్ పరికరాలు కాలిపోతున్నాయన్నారు. పంట కాల్వల్లో పూడిక పేరుకుపోతోందని, పూడిక తీయకపోవడంతో పంటలకు సరిగా నీరు రావడం లేదని నారా లోకేశ్ ముందు మొరపెట్టుకున్నారు. వరి పంటకు సరైన గిట్టుబాటు ధర లేదని, పండిన పంటలకు పరదాలు ఇవ్వకపోవడంతో ధాన్యం తడిచి మొలకలు వస్తున్నాయని వాపోయారు. విద్యుత్ బిల్లులు ఎక్కువ రావడంతో పెన్షన్లు తొలగిస్తున్నట్లు చెప్పారు. నాసిరకం మద్యం తాగడంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నట్లు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎదుట తమ సమస్యలను ఏకరువుపెట్టారు.గ్రామస్థుల సమస్యలన్నీ విన్న నారా లోకేశ్ టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ ద్వారా నిదులు కేటాయించినట్లు పేర్కొన్నారు. అయితే వాటిని వినియోగించుకోలేని చేతగాని సీఎం జగన్ మోహన్ రెడ్డి అని నారా లోకేశ్ మండిపడ్డారు. టీడీపీ అధికారంలోకి రాగానే వాటర్ గ్రిడ్ ద్వారా ఇంటింటికీ 24 గంటల పాటూ మంచి నీటిని సరఫరా చేస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన జగన్ కు నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలన్న ఆలోచన లేదని విమర్శలు గుప్పించారు. టీడీపీ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత లో-ఓల్టేజ్ సమస్య లేకుండా చూస్తామని నారా లోకేశ్ హామీ ఇచ్చారు. ప్రజలకు, ఆక్వా రైతులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తామన్నారు. నీరు-చెట్టు ద్వారా టీడీపీ హయాంలో కాల్వల్లో పూడిక తీయించే వాళ్లమని చెప్పుకొచ్చారు. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక దాన్ని మరుగున పడేశారని ఆరోపించారు. నీటి తీరువా పెంచి రైతుల్ని దోచుకుంటున్నారని విమర్శించారు. సాగు నీటి కాల్వలపై దృష్టి పెట్టడం లేదని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సంవత్సరం కాల్వల మరమ్మతులు, పూడికతీత చేపడతామని చెప్పుకొచ్చారు. వరి ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తామని హామీ ఇచ్చారు. విద్యుత్ ఛార్జీలను నియంత్రిస్తామన్నారు. రకరకాల సాకులు చూసి 6 లక్షల పింఛన్లను రద్దు చేశారని జగన్ సర్కారుపై మండిపడ్డారు. వారందరికీ తిరిగి పెన్షన్లు మంజూరు చేస్తామన్నారు. రాష్ట్రంలో జె బ్రాండ్ల మద్యాన్ని నిషేధిస్తామని అన్నారు.

# అంతర్గత గొడవపై రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

తెలంగాణ కాంగ్రెస్‌పై ఏఐసీసీ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామన్నారు. భాగ్యనగరం వేదికగా ఈ నెల 16, 17 తేదీల్లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సీడబ్ల్యూసీ సమావేశాలను హైదరాబాద్‌లో నిర్వహించాలని ఏఐసీసీకి గతంలో లేఖ రాసినట్లు తెలిపారు. ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే నాటి హైదరాబాద్ సంస్థానానికి చెందిన వ్యక్తి అని, రజాకార్ల చేతిలో ఖర్గే కుటుంబం చనిపోయిందన్నారు. తెలంగాణ రాజకీయాలతో పాటు జాతీయ రాజకీయాలపై సీడబ్ల్యూసీలో చర్చిస్తామన్నారు. 16న తాజ్ కృష్ణాలో సీడబ్ల్యూసీ సమావేశం ఉంటుందని, 17న పరేడ్ గ్రౌండ్‌లో సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు చెబుతూ కార్యక్రమం ప్రారంభిస్తామని, 18న గ్యారంటీ స్కీమ్‌లపై ప్రచారం చేస్తామన్నారు. సీడబ్ల్యూసీ సమావేశంలో ఐదు రాష్ట్రాల ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికలు, పొత్తులు, వ్యూహాలు, కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై నిర్ణయాలు తీసుకోనుందన్నారు. ఇండియా కూటమి గెలుపుకు అవసరమైన వ్యూహం తెలంగాణలోనే రూపొందుతుందన్నారు.

# రేవంత్-జగ్గారెడ్డి చెట్టాపట్టాల్

గాంధీ భవన్‌లో రేవంత్ రెడ్డి, జగ్గారెడ్డి చెట్టాపట్టాల్ వేసుకొని తిరిగారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ కొత్త వారికి ప్రాధాన్యత ఇస్తూనే పాతవారికీ టిక్కెట్లు ఇవ్వాలన్నారు. జనగామ జిల్లాలో పొన్నాల లక్ష్మయ్య వంటి సీనియర్ నేతకు టిక్కెట్ ఇవ్వకుంటే తప్పుడు సంకేతాలు వెళ్తాయన్నారు.

# ఓటమి భయంతోనే బీజేపీ జమిలి అంటుంది

జనగామ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్ రావు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై విమర్శనాస్త్రాలు సంధించారు. జనగామలో ఆయన మాట్లాడుతూ, దక్షిణాదిపై బీజేపీకి ఎందుకంత చిన్నచూపు? అని మండిపడ్డారు. బీజేపీకి ఓటమి భయం పట్టుకుందని, అందుకే జమిలి ఎన్నికలు అంటోందని ఎద్దేవా చేశారు. దక్షిణాదిలో ఓడిపోతామనే భయంతోనే బీజేపీ వివక్ష చూపుతోందని విమర్శించారు. జమిలి ఎన్నికల కమిటీలో దక్షిణాది వారికి చోటు లేకుండా చేశారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఢిల్లీలో కీలక శక్తిగా ఎదుగుతుందని స్పష్టం చేశారు. కొందరు డిక్లరేషన్ లు అంటూ నాటకాలకు తెరలేపారని కాంగ్రెస్ నేతలపై హరీశ్ మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ కు డిక్లరేషన్ ఇచ్చారని స్పష్టం చేశారు. చెల్లని రూపాయికి గీతలెక్కువ అన్నట్టు గెలవని కాంగ్రెస్ కు హామీలెక్కువ అని వ్యంగ్యం ప్రదర్శించారు. ఛత్తీస్ గఢ్, కర్ణాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉందని, కానీ వికలాంగుల పెన్షన్ రూ.1000 మాత్రమేనని విమర్శించారు. కాంగ్రెస్ గెలిస్తే అభివృద్ధి ముగిసిపోతుందని హరీశ్ రావు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నిరంతరాయ విద్యుత్ కు కోత పడుతుందని అన్నారు. ఎవరెన్ని ట్రిక్కులు చేసినా కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## శ్రీనివాస్‌గౌడ్ ఎలక్షన్ పిటిషన్‌పై అడ్వకేట్ కమిషన్ నియామకం

సాక్షుల విచారణ, ఎవిడెన్స్ ను పరిశీలించనున్నారు. సాక్ష్యులకు వ్యక్తిగతంగా నోటీసులు జారీ చేయాలని రిజిస్ట్రీ కి హైకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. అడ్వకేట్ కమిషనర్ ముందు హాజరవ్వాల్సిందిగా సాక్షులకు హైకోర్టు ఆదేశించింది. అడ్వకేట్ కమిషనర్ ఈనెల 8న ప్రస్తుత మెదక్ జిల్లా ఆర్డీవో స్టేట్మెంట్ రికార్డ్ చేయనున్నారు. ఈనెల 11 న నల్గొండ అడిషనల్ కలెక్టర్ స్టేట్మెంట్ ను రికార్డ్ చేయనున్నారు అడ్వకేట్ కమిషనర్. ఈ కేసు తదుపరి విచారణను సెప్టెంబర్ 12 కు వాయిదా వేసింది హైకోర్టు.

### తెలంగాణ ప్రజా ప్రతినిధుల కోర్టు జడ్జి సస్పెండ్

మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో పాటు ఎన్నికల సంఘం అధికారులపై కేసులు నమోదు చేయాలని తీర్పు ఇచ్చిన తెలంగాణ ప్రజాప్రతినిధుల కోర్టు జడ్జి జయకుమార్ ను సుప్రీంకోర్టు సస్పెండ్ చేసింది. శ్రీనివాస్ గౌడ్ కేసులో తమపైనా కేసుల నమోదుకు కోర్టు ఆదేశించడంతో ఎన్నికల కమిషన్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రాజ్యాంగ బద్ద వ్యవస్థలపై ఎలా కేసులకు ఆదేశిస్తారని సుప్రీంకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసంది. రాజ్యాంగ వ్యవస్థలపై కేసులు నమోదుకు ఇచ్చిన ఆదేశాలను నిలిపివేసి.. జడ్జి జయకుమార్ ను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎన్నిక చెల్లదని మహబూబ్ నగర్ కు చెందిన రాఘవేంద్రరాజు 2019లో హైకోర్టులో పిటిషన్ వేశారు. 2018లో జరిగిన ముందస్తు అసెంబ్లీ ఎన్నికల సమయంలో సమర్పించిన అఫిడవిట్‌లో ఆస్తులు, అప్పుల వివరాలు పూర్తిగా ప్రకటించలేదని పిటిషనర్ కోర్టు దృష్టికి తెచ్చారు. శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్యేగా, మంత్రిగా కొనసాగే అర్హత లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. అయిదే రాఘవేంద్రరాజు పిటిషన్‌ను తిరస్కరించాలని మంత్రి శ్రీనివాస్ గౌడ్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మంత్రి అభ్యంతరాలు పరిశీలించాలని ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు హైకోర్టుకు బదిలీ చేసింది. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అభ్యంతరాలను తోసిపుచ్చుతూ పిటిషన్‌ను కొట్టివేసింది.

# రాజధాని రైతులకు కౌలు ఎప్పుడు ఇస్తారు.?

అమరావతి రాజధాని సమీకరణ రైతు సమాఖ్య, రాజధాని పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. రైతుల తరపున సోమవారం హైకోర్టులో సీనియర్ న్యాయవాది ఉన్నం మురళీధర్ వాదనలు వినిపించారు. రైతులకు కౌలు చెల్లించేందుకు జీవో ఇచ్చిన ప్రభుత్వం కౌలు చెల్లించలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఏటా మేలో కౌలు చెల్లించేవారని, ఈ ఏడాది ఇప్పటి వరకు చెల్లింపులు జరపలేదన్నారు. కౌలు మినహా, వేరే ఆధారం లేకపోవడంతో రైతులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కోర్టుకు వివరించారు. గతంలో పిటిషన్ వేస్తే కేవలం పిటిషనర్ రైతుకే కౌలు ఇచ్చి, మిగతా రైతులకు ఇవ్వలేదని పేర్కొన్నారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు ఏటా మే 1లోపు వార్షిక కౌలు చెల్లించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం, సీఆర్‌డీఏపై ఉందన్నారు. కానీ ఇప్పటివరకు చెల్లించలేదన్నారు. కోర్టుకు వెళ్లినవారికే కౌలు వేస్తామన్నట్లు ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. సొమ్ము విడుదల చేయాలని ప్రభుత్వానికి సీఆర్‌డీఏ కమిషనర్ లేఖ రాశారని వార్షిక కౌలు కోసం సీఎఫ్ఎంఎస్‌లో అప్‌లోడ్ చేసిన బిల్లులన్నీ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రైతులకు కౌలు సొమ్ము చెల్లించేందుకు బడ్జెట్ కేటాయించారని బటన్ నొక్కితే చాలు కౌలు సొమ్ము రైతులకు చేరుతుందన్నారు. అమరావతి రైతుల పట్ల ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని, సొమ్ము చెల్లింపులో ప్రభుత్వం కావాలనే జాప్యం చేస్తోందని రైతుల తరఫు న్యాయవాది ఆరోపించారు. సొమ్ము చెల్లించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోర్టును కోరారు. దీనిపై వాదనలు విన్న ధర్మాసనం సీఆర్‌డీఏ, ప్రభుత్వం తరపు న్యాయవాదులను కౌలు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించింది. తాము ప్రభుత్వం నుంచి ఆదేశాలు తీసుకుంటామని ప్రభుత్వ న్యాయవాది చెప్పడంతో వచ్చే మంగళవారంలోపు ప్రభుత్వం సమాధానాలతో రావాలని కోర్టు ఆదేశించింది. కేసు విచారణను వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది.

### జీఓ వచ్చింది.. డబ్బులే రాలేదు

రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు కౌలు నిర్ణయిస్తూ 2016లో అప్పటి టీడీపీ ప్రభుత్వం జీవో జారీ చేసింది. మెట్ట భూములకు ఎకరాకు రూ.30 వేలు, ఏటా రూ.3 వేలు పెంపు, జరీబు భూములకైతే రూ.50 వేలు వంతున ఏటా రూ.5 వేలు చొప్పున పెంచుతూ వార్షిక కౌలు చెల్లించాల్సి ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.240 కోట్లను విడుదల చేస్తూ ప్రభుత్వం ఈ ఏడాది మే 5న జీవో జారీ చేసింది.

భూముల పత్రాలు సక్రమంగా ఉన్న వారి వివరాలు పరిశీలించి సీఆర్డీఏ అధికారులు 22,948 మంది రైతులకు చెల్లించాల్సిన రూ.183.17 కోట్ల కౌలు బిల్లులను సీఎఫ్ఎంఎస్‌లోకి అప్‌లోడ్ చేశారు. దీనికి ఇంకా ప్రభుత్వం నుంచి ఆమోదం లభించలేదు. దీంతో మంగళగిరి మండలం పోతిన శ్రీనివాసరావు హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో జులై నెల 10న కోర్టులో ఈ వ్యాజ్యం విచారణకు రానుండడంతో ప్రభుత్వం హడావుడిగా అంత వరకే విడుదల చేసింది. ఏడో విడతలో ఈ రైతు కౌలుకు సంబంధించిన బిల్లుకే మోక్షం కలిగింది. ఫలితంగా అందులో ఉన్న 2,139 మంది రైతుల సంబంధించి రూ.16.63 కోట్లు వారి ఖాతాల్లో జమ అయ్యాయి. మిగిలిన వారికి ఇంకా మంజూరు చేయలేదు. వాటి కోసం అమరావతి రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. తమకు ఇతర ఆదాయ వనరులు లేవని, ప్రభుత్వం నుంచి వచ్చే కౌలే దిక్కని రైతులు చెబుతున్నారు.

# ఎన్నికలు లేకపోతే వ్యాపారాలు ఏమైపోవాలి.?

కారణం అవుతాయి. ఇటీవలి కాలంలో ఎన్నికల కోసం పనిచేసే వ్యవస్థ విస్తృతం అయింది. ఓ రకంగా పరిశ్రమలాగా మారింది. ఐదేళ్లకోసారి మాత్రమే ఎన్నికలంటే వాటి పరిస్థితి ఏం కావాలి.?

### - రాజకీయ అవినీతి సొమ్ము బయటకొచ్చేది ఎన్నికల ద్వారానే

మన దేశంలో వనరుల దోపిడీ ద్వారా ప్రజలను దోపిడీ చేయడం ద్వారా అవినీతి ద్వారా రాజకీయ నేతలు వెనకేస్తున్న సొమ్ములు లక్షల కోట్లలోనే ఉంటాయి. చాలా మంది రాజకీయ నేతలు తాము అవినీతి పరగా సంపాదించి ఎన్నికల్లో ఖర్చు పెడుతూంటారు

. ఏదో ఓ సందర్భంలో రావడం వల్ల తమ అవినీతి సొమ్మును ఖర్చు చేస్తూంటారు. అదే ఎలాంటి ఖర్చు అవసరం లేకపోతే దాచి పెట్టుకుంటారు కానీ అవినీతి చేయడం ఆపేయరు. ఎందుకంటే మన రాజకీయ నేతల్లో దోచుకోని వారు అంటూ ఎవరూ లేరు. కానీ కొంత మంది రాజకీయ అవినీతి చేసి రాజకయానికే ఖర్చు చేస్తారు. కొంత మంది వ్యక్తిగత ఆస్తులు పెంచుకుంటారు. ఖర్చు పెట్టాల్సిన అవసరం లేకపోతే అందరూ దాచుకుంటారు.

### జమిలీ ఎన్నికలకు ఖర్చు సాకు మాత్రమే

నిజానికి దేశవ్యాప్తంగా ఎన్నికల నిర్వహణ వల్లే అయ్యే ఖర్చు పది వేల కోట్లు మాత్రమే . అది ప్రభుత్వం పెట్టే ఖర్చు .

కానీ రాజకీయ పార్టీలు పెట్టే ఖర్చు దానికి కొన్ని వందలరెట్లు ఉంటుంది. ఒక్క తెలంగాణ లేదా ఏపీ రాష్ట్రంలోనే రాజకీయ పార్టీలు అనధికారికంగా పెట్టే ఖర్చు వేల కోట్లలోనే ఉంటుంది. అభ్యర్థులందరూ ఓట్లు కొనేందుకూ డబ్బులు ఉపయోగిస్తారు. వరుసగా ఏదో ఓ ఎన్నిక రాకపోతే ఈ డబ్బులన్నీ గుప్తంగా ఉండిపోతాయి.

# ఏపీలో గెలిచేదెవరు.?

### - మారుతున్న రాజకీయం

ఏపీలో 2014 ఎన్నికల రాజకీయం రిపీట్ అవుతుందనే అంచనాలు ఉన్నాయి. టీడీపీ, జనసేన మధ్య పొత్తు దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని తమతో కలుపుకొని వెళ్లాలని టీడీపీ, జనసేన భావిస్తున్నాయి. మూడు పార్టీలు కలిస్తేనే జగన్ ను ఓడిస్తామనే అంచనాలతో ఉన్నాయి. ముఖ్యమంత్రి జగన్ మాత్రం సింగిల్ గానే పోటీ చేస్తానని చెబుతున్నారు. తన హయాంలో అందించిన సంక్షేమమే తమను గెలిపిస్తుందనే నమ్మకంతో ఉన్నారు. ప్రతీ ఇంటికి మంచి జరిగితేనే తనకు మద్దతుగా నిలవాలని అభ్యర్థిస్తున్నారు. అటు జగన్ సంక్షేమానికి పోటీగా టీడీపీ సంక్షేమ మేనిఫెస్టో ప్రకటంచింది. కానీ, ఆశించిన స్థాయిలో టీడీపీ సంక్షేమానికి ఆదరణ కనిపించటం లేదు.

### - బీజేపీ ముందు కొత్త ప్రతిపాదనలు

ఈ సమయంలోనే చంద్రబాబు బీజేపీకి దగ్గరయ్యే ప్రయత్నాలు ముమ్మరం చేసారు. ప్రధాని మోదీ నాయకత్వం పైన ప్రశంసలు కురిపిస్తున్నారు. తెలంగాణలో ఒంటరి పోరు సంకేతాలు ఇచ్చిన టీడీపీ, ఏపీలో మాత్రం బీజేపీతో కలిసి పోటీ చేయాలనే ప్రయత్నాలు చేస్తోంది. ఇందుకోసం నేరుగా ప్రధాని మోదీ, అమిత్ షా తో మంతనాల దిశగా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. 2018లో కేవలం ప్రత్యేక హోదా విషయంలో నే తాము ఎన్డీఏ నుంచి బయటకు వచ్చామని చంద్రబాబు ముందస్తుగానే ప్రజలకు వివరణ ఇవ్వటం మొదలు పెట్టారు. అయితే, బీజేపీ అధినాయకత్వం నుంచి ఇప్పటి వరకు టీడీపీతో పొత్తుపైన ఎటువంటి సానుకూల సంకేతాలు రాలేదు. అయినా, చివరి వరకు చంద్రబాబు ప్రయత్నాలు కొనసాగించే అవకాశం కనిపిస్తోంది. కేంద్రంలోని ముఖ్యులు అత్యంత ప్రతిష్ఠాత్మక సంస్థతో చేయించిన సర్వేలో ఏపీలోని పరిస్థితులపైన అధ్యయనం చేసినట్లు ప్రచారం సాగుతోంది.

### పొత్తులపై బీజేపీ నిర్ణయం ఏంటి

కేంద్రం పెద్దలకు అందిన సర్వేలో ఏపీలో అధికార వైసీపీకి 53 శాతం ఓటర్ల మద్దతు ఉన్నట్లు తేలింది. ఇదే సమయంలో పలు జాతీయ సంస్థల సర్వేలోనూ వైసీపీకే 18కి పైగా లోక్ సభ స్థానాలు వస్తాయని చెబుతూ వచ్చాయి. ఈ సమయంలో బీజేపీకి లోక్ సభ లో మద్దతు కీలకం కావటంతో ఎవరికి ఎక్కువ సీట్లు వస్తే వారితో బీజేపీ బంధం కొనసాగే అవకాశం ఉందనే అభిప్రాయం ఉంది. దీంతో టీడీపీ నుంచి ఏపీలో పొత్తుల కోసం కొత్తగా బీజేపీ, జనసేనకు ప్రతిపాదనలు అందినట్లు తెలుస్తోంది. పొత్తుల్లో భాగంగా 60 అసెంబ్లీ, 10 లోక్ సభ ఇచ్చేందుకు సిద్దమంటూ సంకేతాలు పంపినట్లు చెబుతున్నారు. ఇటు వైసీపీ పలు మార్గాల్లో నిర్వహించిన సర్వే లెక్కల్లో 60 శాతం వరకు పాజిటివ్ ఓటింగ్ ఉన్నట్లు వెల్లడించారు. దీంతో, సర్వేలు వైసీపీ వైపు ఉండటంతో బీజేపీ ఎటువైపు ఉంటుందనేది ఆసక్తి కరంగా మారుతోంది.

# గద్వాల ఎమ్మెల్యేగా డీకే అరుణ

విషయం తెలిసిందే. అయితే.. కోర్టు తీర్పు ఇచ్చి రోజులు గడుస్తున్నా ఆమె ఇంకా ఎమ్మెల్యేగా అధికారికంగా ప్రకటించబడలేదు. కాగా ఇప్పుడు గద్వాల ఎమ్మెల్యేగా డీకే అరుణను గుర్తించాలంటూ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. డీకే అరుణను ఎమ్మెల్యేగా గుర్తించాలంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయానికి కేంద్ర ఎన్నికల సంఘం ఈరోజు లేఖ రాసింది. గద్వాల నుంచి డీకే అరుణ ఎమ్మెల్యేగా ఎన్నికైనట్లుగా ప్రచురించాలని కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించింది. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీకి కూడా లేఖ రాశారు. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను గెజిట్‌లో ప్రచురించాలని ఈ లేఖలో కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొంది. అయితే 2018 అసెంబ్లీ ఎన్నికల్లో గద్వాల నుండి బరిలోకి దిగిన డీకే అరుణ బీఆర్ఎస్ అభ్యర్థి కృష్ణమోహన్ రెడ్డి చేతిలో ఓడిపోయిన విషయం తెలిసిందే. కాగా ఎన్నికల వేళ సమర్పించిన అఫిడవిట్‌లో కృష్ణమోహన్ రెడ్డి తప్పుడు సమాచారం ఇచ్చారని డీకే అరుణ హైకోర్టును ఆశ్రయించగా ఆయనపై హైకోర్టు అనర్హత వేటు వేసింది. ఆయన ఎన్నిక చెల్లదని గద్వాల ఎమ్మెల్యేగా డీకే అరుణను గుర్తిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చింది.

# మూడో పెళ్లి చేసుకున్న హరీష్ సాల్వే

**లండన్ :** దేశంలోని ప్రముఖ న్యాయవాదుల్లో ఒకరైన, భారత మాజీ సొలిసిటర్ జనరల్ హరీశ్ సాల్వే మరోసారి పెళ్లి బంధంతో ఒక్కటయ్యారు. సాల్వే 68 ఏళ్ల వయసులో మూడో పెళ్లి చేసుకున్నాడు. సాల్వే ఇటీవల లండన్‌లో అంగరంగ వైభవంగా వివాహ వేడుకలో త్రినాను వివాహం చేసుకున్నాడు. ఈ వివాహానికి నీతా అంబానీ, లలిత్ మోదీ సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు.దేశంలో టాప్ లాయర్ మాజీ సొలిసిటర్ జనరల్ హరీశ్ సాల్వే ముచ్చటగా మూడోసారి పెళ్లి కొడుకయ్యారు. 68 ఏళ్ల వయస్సులో ఆయన వివాహం చేసుకున్నారు. లండన్‌లో జరిగిన హరీశ్‌సాల్వేకు అతిరథమహారథులు హాజరయ్యారు. త్రీనాను పెళ్లి చేసుకున్నారు హరీశ్‌సాల్వే.. జమిలి ఎన్నికల కోసం కేంద్రం నియమించిన కమిటీలో కూడా కీలకసభ్యుడిగా ఉన్నారు హరీశ్‌సాల్వే. దేశంలోని ప్రముఖ్య వ్యాపారవేత్తలంతా హరీశ్‌సాల్వే మ్యారేజ్‌కు హాజరయ్యారు. ముకేశ్ అంబానీ, నీతాఅంబానీ , సునీల్ మిట్టల్ , లక్ష్మి నివాస్ మిట్టల్ గోపి హిందూజా విందుకు హాజరయ్యారు. అంతేకాదు ఐపీఎల్ మాజీ ఛైర్మన్ లలిత్ మోదీ , ఆయన గార్ల్‌ఫ్రెండ్ ఉజ్వల్ రౌత్ కూడా పార్టీలో పాల్గొన్నారు.హరీశ్‌సాల్వే తన మొదటి భార్య మీనాక్షికి 2020లో విడాకులు ఇచ్చారు. తరువాత కరోలిన్ బ్రసార్డ్‌ను పెళ్లి చేసుకున్నారు. హరీశ్ సాల్వే అంతర్జాతీయ న్యాయస్థానంలో భారత్ తరపున పలు కేసులను వాదించారు. కుల్‌భూషణ్ జాదవ్ కేసులో పాక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడారు.టాటాగ్రూప్ , రిలయన్స్ సంస్థలకు కూడా ఆయన లీగల్ అడ్వయిజర్‌గా ఉన్నారు. 1999 నుంచి 2002 వరకు సొలిసిటర్ జనరల్‌గా బాధ్యతలు నిర్వహించారు హరీశ్ సాల్వే.హరీష్ సాల్వే వృత్తిరీత్యా కళాకారిణి అయిన కరోలిన్ బ్రాస్సార్డ్‌ను 2020లో వివాహం చేసుకున్నారు. ఇది మాత్రమే కాదు, సాల్వే క్రైస్తవ మతంలోకి మారారు. ఇక సాల్వే మొదటి భార్య గురించి చెప్పాలంటే ఆమె పేరు మీనాక్షి సాల్వే. హరీష్ సాల్వే 2020 ప్రారంభంలో తన మొదటి భార్య మీనాక్షి సాల్వే నుండి చట్టబద్ధంగా విడిపోయారు. ఇద్దరికీ ఇద్దరు కూతుళ్లు. పెద్ద కూతురు పేరు సాక్షి కాగా, చిన్న కూతురు పేరు సానియా. ఇప్పుడు మరోసారి లండన్‌లో త్రినా అనే మహిళను సాల్వే మూడో పెళ్లి చేసుకున్నాడుదేశంలోనే అత్యంత ఖరీదైన లాయర్లలో హరీశ్ సాల్వే పేరున్న సంగతి తెలిసిందే. సాల్వే 2003లో అంతర్జాతీయ వ్యవహారాలను సమర్థించడం ప్రారంభించారు. దీని తరువాత అతను లండన్‌లో మాత్రమే నివసించడం ప్రారంభించాడు. అతను 2013లో ఇంగ్లీష్ బార్‌లో నియమితుడయ్యాడు. అదే సంవత్సరంలో క్వీన్స్ కౌన్సెల్‌గా నియమించబడ్డాడు. ఇది మాత్రమే కాదు, సాల్వే వోడాఫోన్, ముఖేష్ అంబానీ, రతన్ టాటా , పెద్ద వ్యక్తుల కేసులపై కూడా పోరాడారు.సాల్వే లండన్‌లో నివసిస్తున్నారు. వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా మాత్రమే భారతదేశంలో చట్టాన్ని అభ్యసిస్తున్నారు. దీనితో పాటు, సాల్వే అంతర్జాతీయ న్యాయస్థానంలో భారతదేశం తరపున కులభూషణ్ జాదవ్ తరపున ప్రాతినిధ్యం వహించాడు, దీనికి అతను కేవలం ఒక రూపాయి మాత్రమే తీసుకున్నాడు. ఈ కేసులో సాల్వేపై చాలా ప్రశంసలు వచ్చాయి.

# పుష్పను మించిన స్మగ్లింగ్...

**నల్గొండ :** ఇటీవలే వచ్చిన పుష్ప సినిమా ఓ సంచలనం.. రియాల్టీని మించిన స్థాయిలో సినిమా.. ఎర్రదొంగల కథను కటింకి కట్టినట్లుగా అచ్చుగుద్దినట్లుగా తెరమీద చూపించారు. అయితే ఇప్పుడు అదే తరహాలో స్మగ్లింగ్ చేసేందుకు ప్రయత్నిస్తూ అడ్డంగా దొరికిపోతున్నారు స్మగ్లర్లు. ఎంత తెలివిగా స్మగ్లింగ్ చేసినప్పటికీ పోలీసుల చేతికి చిక్కిపోతున్నారు. అలా పుష్ప తరహాలోనే.. అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. పోలీసులను బురిడీ కొట్టిస్తూ పుష్ప సినిమా తరహాలో అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ముఠా గుట్టును పోలీసులు రట్టుచేశారు. ఈ వ్యవహారంలో నలుగురిని అరెస్టు చేసి 208 కిలోలు గంజాయి స్వాధీనం చేసుకున్నారు.ఇదంతా పెద్ద గేమ్ ప్లాన్.. అయితే వారు వేసిన వ్యూహం అడ్డంగా దొరికిపోయింది. ఏపీ టు మహారాష్ట్ర.. వయా తెలంగాణ సాగిన గంజాయి స్మగ్లింగ్‌కు బ్రేకులు వేశారు స్పెషల్ పోలీసులు. ఈ ముఠాను నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పట్టుకుంది. హైవేపై కాకుండా గ్రామీణ ప్రాంతాలను ఎంచుకుని చిన్న చిన్న దారుల్లో ప్రయాణిస్తూ చేరవేయాల్సిన చోటికి పక్కా చేరుకోవలి. కానీ, కథ అడ్డం తిరిగింది.వేరే దారిలో ప్రయాణం చేస్తూ విజయనగరం మీదుగా గుంటూరు, మాచర్ల.. ఇక్కడి నుంచి తెలంగాణలోకి రావాలి.. తెలంగాణలోని దేవరకొండ, కల్వకుర్తి, జడ్చర్ల మీదుగా మహారాష్ట్రలోకి ఎంట్రీ ఇవ్వాలి. గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న ముఠాను బయట పెట్టారు నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సిబ్బంది.ఓ ఖాళీ లారీ ఇలా కిలోమీటర్లు కిలోమీటర్లు చుట్టేస్తోంది. ఎవరికీ అనుమానం రాకుండా దూసుకుపోతోంది. ఆ లారీకి ముందు ఎస్కార్ట్ లో కారు.. ముందు దారిలో పోలీస్ చెకింగ్ ఉందా..? లేదా..? అన్నది కారులో ఉన్న వాళ్లు చెక్ చేస్తు వెళ్తుంటారు. ఏదైనా ఉంటే ముందే హెచ్చరించడం ఇది వారి ప్లాన్. కానీ బెడిసి కొట్టింది.అడ్డంగా దొరికిన ఈ గాంజాయి పుష్పా గ్యాంగును పోలీసులు ఈజీగా పట్టుకున్నారు. ఈ వివరాలను ఎస్పీ సునీతా రెడ్డి మీడియా తెలిపారు. నిందితుల దగ్గరి నుంచి కోటి రూపాయల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు సునీతా రెడ్డి వెల్లడించారు. కారులో ఉన్న ముగ్గురు, లారీలో ఇద్దరిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు తెలిపారు. విజయనగరం నుంచి మహారాష్ట్రకు లారీలో గంజాయి తరలిస్తున్న ఐదుగురు సభ్యుల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి 208 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. టీఎస్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (టీఎస్ఎన్ఏబీ) అధికారులు , పోలీసులతో కలిసి జాయింట్ ఆపరేషన్ నిర్వహించి పథకం ప్రకారం నిందితులను పట్టుకున్నారు.

# మూడేళ్ల గ్యాప్ తరవాత మళ్లీ తెరపై అనుష్క

## - 7న వస్తున్న మిస్, మిస్టర్ పోలి శెట్టి మూవీ - జవాన్‌తో పాటు హడ్డీ కూడా విడుదల




సెప్టెంబర్ నెల హిట్ సినిమాతో మొదలైంది. ఒకటో తేదిన విడుదలైన 'ఖుషి' సూపర్ హిట్ టాక్‌తో దూసుకెళ్తుంది. అదే జోరుతో ఈ వారం కూడా థియేటర్స్, ఓటీటీ సందడి చేయడానికి పలు చిత్రాలు సిద్ధమయ్యాయి. తెరపపై అనుష్కను చూసి మూడేళ్లు అవుతోంది. 'నిశ్శబ్దం' చిత్రం తర్వాత కొంత గ్యాప్ తీసుకున్న ఆమె తాజాగా 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించడానికి సిద్ధమవుతోంది. మహేశ్‌బాబు.పి దర్శకత్వం వహించారు. ఇందులో హీరోగా నటించిన నవీన్ పోలిశెట్టి స్టాండప్ కమెడీయన్‌గా, అనుష్క చెఫ్ పాత్రలు పోషించారు. యు.వి.క్రియేషన్స్ పతాకంపై వంశీ, ప్రమోద్ నిర్మించిన ఈ చిత్రం ఈ ఏడో తేదిన విడుదల కానుంది. అభినవ్ గోమటం, మురళీశర్మ, తులసి తదితరులు నటించిన ఈ చిత్రాన్ని తెలుగుతోపాటు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేయనున్నారు.'పఠాన్' చిత్రంతో రికార్డులు సృష్టించిన బాలీవుడ్ బాద్‌షా షారుక్ ఖాన్ కీలక పాత్రల్లో నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'జవాన్'. తమిళ దర్శకుడు అట్లీ ఈ చిత్రానికి దర్శకుడు. నయనతార కథానాయిక. బ్లాక్‌బస్టర్ 'పఠాన్' తర్వాత షారుక్ నుంచి వస్తోన్న ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఎ÷-జగైటింగ్‌గా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా పోస్టర్, పాటలకు చక్కని స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. ట్రైలర్ అయితే ఓ రేంజ్‌లో సంచలనం సృష్టించింది. విజయ్ సేతుపతి విలన్ పాత్ర పోషించిన ఈ చిత్రంలో ప్రియమణి, సన్యా మల్హోత్రా కీలక పాత్రధారులు. ఈ నెల 7న ఈ సినిమా థియేటర్స్‌లో విడుదల కానుంది. ఇప్పటికే థియేటర్‌లో అలరించిన చిత్రాలు ఓటీటీలో కూడా సందడి చేయడానికి రెడీ అయ్యాయి. ఆగస్ట్ 10న విడుదలై సంచలన విజయం సొంతం చేసుకున్న 'జైలర్' సినిమా కోసం ఓటీటీ వీక్షకులు ఎంతో ఆతురతగా ఎదురుచూస్తున్నారు. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో రజనీకాంత్ నటించిన ఈ చిత్రం 'అమెజాన్ ప్రైమ్ వీడియో' వేదికగా సెప్టెంబర్ 7 నుంచి స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతోపాటు తమిళ, కన్నడ, మలయాళ బాషల్లో కూడా అందుబాటులో ఉంది. ట్రాన్స్‌జెండర్ పాత్రతో ప్రేక్షకులను అలరించడానికి వస్తున్నారు నవాజుద్దీన్ సిద్ధిఖీ. ఆయన కీలక పాత్రలో అక్షత్ అజయ్ శర్మ దర్శకత్వం వహించిన చిత్రం 'హడ్డీ'. ఇందులో నవాజుద్దీన్.. అమ్మాయిగా మారాలనుకునే హరి అనే పాత్రలో నటిస్తున్నారు. మరి హరి అమ్మాయిగా మారడానికి కారణం ఏంటి? తర్వాత ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి? అతనికి జరిగిన అన్యాయ్యానికి ఎలా పగతీర్చుకున్నాడు? అన్నది కథ. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా జీ5 ఓటీటీ వేదికగా సెప్టెంబరు 7వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది.

# హరిహర వీరమల్లుపై ఆలస్యంగా పోస్టర్ విడుదల




పవన్ కళ్యాణ్ లైనప్‌లో హరిహర వీరమల్లు ప్రాజెక్ట్ పై పవన్ బర్త్‌డేకు ఓ స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేసి సినిమా ఉందని క్లారిటీ ఇచ్చారు. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా రెండేళ్ల క్రితమే పట్టాలెక్కింది. అయితే హరిహర వీరమల్లు పరిస్థితి కూడా దాదాపుగా ఆగుతూ పోతోంది. ఐదారు నెలల కింద ప్రకటించిన సినిమాలు సైతం షూటింగ్ చివరి దశలోకి వచ్చేస్తున్నాయి. కానీ హరి హర వీరమల్లు మాత్రం ఓ కొలిక్కి రాలేకపోతుంది. ఈ సినిమా పెండింగ్ వర్క్ ఇంకా చాలానే ఉందని ఇన్‌సైడ్.పవన్ ప్రస్తుతం రాజకీయాలతో బిజీగా ఉండటంతో ఈ సినిమాను పక్కన పెట్టాడు. పైగా ఐదారు నెలల్లో కంప్లీట్ అవుతుందంటే డేట్స్ అ÷-జడెస్ట్ చేయొచ్చు. కానీ ఈ సినిమా పీరియాడిక్ నేపథ్యంలో భారీ బ్జడెట్‌తో రూపుదిద్దుకుంటుంది. అందుకే పవన్ ఈ సినిమాకు డేట్స్ కేటాయించలేకపోతున్నాడట. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా రిలీజ్‌పై ఫుల్ క్లారిటీ ఇచ్చేశాడు నిర్మాత ఏ.ఎం రత్నం. హరిహర వీరమల్లు సినిమా పీరియాడిక్ కాన్సెప్ట్‌తో గ్రాండ్ స్కేల్‌పైన తెరకెక్కుతుందని వెల్లడించారు. ఇప్పటికిప్పుడు పవన్ కళ్యాణ్ డేట్స్ ఇచ్చిన సినిమాను పూర్తి చేయడం కష్టం. ఎందుకంటే ఇది రెగ్యులర్ సినిమా కాదు. పెద్ద సెట్స్ వేయాలి. గ్రాఫిక్స్ వర్క్ కూడా చాలానే ఉంటుందని చెప్పుకొచ్చాడు. అంతేకాకుండా ఈ ఏడాది ఎండింగ్‌లోపు సినిమానూ పూర్తి చేసి ఆపై వీఎఫ్ఎక్స్ పనులపై కూర్చోవాలని ప్లాన్ చేస్తున్నట్లు చెప్పాడు. ఎట్టి పరిస్థుతుల్లో ఎలక్షన్‌ల ముందే సినిమాను విడుదల చేస్తామని పవన్ అభిమానులకు హామీ కూడా ఇచ్చాడు. దీంతో పవన్ ఫ్యాన్స్ సంతోషం అంతా ఇంతా కాదు. ఎందుకుంటే వచ్చే ఏడాది పవన్‌వి ఇప్పటికే రెండు సినిమాలు విడుదలకు ముస్తాబవుతున్నాయి. ఇక ఇప్పుడు మూడోది కూడా చేరడంతో పట్టరాని సంతోషంతో ఉన్నారు. పదిహేడవ శతాబ్దం నాటి మొఘలాయిలు, కుతుబ్ షాహీల కథాంశంతో ఈ సినిమా తెరకెక్కుతుంది. మొఘల్ కాలం నాటి ఓ వజ్రాల దొంగగా పవన్ ఇందులో కనిపించబోతున్నాడు. ఈ సినిమాలో పవన్‌కు జోడీగా నిధి అగర్వాల్, నర్గీష్ ఫక్రీ నటిస్తున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఏ. దయాకర్ రావు అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నాడు. ఎమ్. ఎమ్ కీరవాణి సంగీతం అందిస్తున్నాడు.

# సలార్‌తో పాటే రూల్స్ రంజన్ విడుదల


కిరణ్ అబ్బవరం, నేహాశెట్టి

ఎస్ఆర్ కల్యాణమండపం సినిమాతో హీరోగా సూపర్ క్రేజ్ సంపాదించుకున్నాడు కిరణ్ అబ్బవరం ఈ యంగ్ యాక్టర్ నటిస్తున్న చిత్రాల్లో ఒకటి రూల్స్ రంజన్. రుథిరమ్ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నాడు. డీజే టిల్లు ఫేం నేహాశెట్టి హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ సినిమా నుంచి మేకర్స్ ఇప్పటికే నాలో నేనే లేను రొమాంటిక్ లవ్ సాంగ్ సమ్మోహనుడాను లాంఛ్ చేయగా.. మ్యూజిక్ లవర్స్ ను ఇంప్రెస్ చేస్తున్నాయి.తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ ను అందించారు మేకర్స్. రూల్స్ రంజన్ చిత్రాన్ని సలార్ పార్టు 1 విడుదలయ్యే తేదీనే ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్టు ప్రకటించారు మేకర్స్. స్టైలిష్, మోడ్రన్ కాస్ట్యూమ్స్‌లో వాక్ చేస్తున్న హీరోహీరోయిన్ల స్టిల్‌తో తాజా అప్‌డేట్ షేర్ చేయగా.. నెట్టింట ట్రెండింగ్ అవుతోంది.ఈ చిత్రానికి అమ్రిష్ మ్యూజిక్ డైరెక్టర్. ఈ మూవీని ఏఎం రత్నం సమర్పణలో స్టార్ లైట్ ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్‌పై దివ్యాంగ్ లావణ్య, మురళీ కృష్ణ వేమూరి తెరకెక్కిస్తున్నారు. రూల్స్ రంజన్ చిత్రంలో మెహర్ చాహల్, వెన్నెల కిశోర్, సుబ్బరాజు, హైపర్ ఆది, వైవా హర్ష, అన్నూ కపూర్, అజయ్, అతుల్ పర్చురే, విజయ్ పాట్కర్, మకరంద్ దేశ్‌పాండే, నెల్లూరు సుదర్శన్, గోపరాజు రమణ, అభిమన్యు సింగ్, సిద్దార్థ్ సేన్ ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కిరణ్ అబ్బవరం దీంతోపాటు ఐం9 ప్రాజెక్ట్‌లో కూడా నటిస్తున్నాడని తెలిసిందే. దీనికి సంబంధించిన కొత్త అప్‌డేట్ రావాల్సి ఉంది.

# రష్మిక అసిస్టెంట్ పెళ్లిలో ఆసక్తికర ఘటన



పుష్ప' సినిమాతో నేషనల్ క్రష్‌గా గుర్తింపు దక్కించుకుంది బెంగుళూరు బ్యూటీ రష్మిక. ప్రస్తుతం 'పుష్ప-2'తో పాటు హిందీలో కూడా వరుస చిత్రాలతో బిజీగా ఉంది. ప్రస్తుతం సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వం వహిస్తున్న 'యానిమల్' చిత్రం డిసెంబర్ 1న విడుదల కానుంది. మరోవైపు లేడీ ఓరియంటెడ్ చిత్రం 'రెయిన్‌బో' లోనూ కనిపించనుంది. తాజాగా ఆమె వీడియో ఒకటి నెట్టింట హల్‌చల్ చేస్తోంది. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన తన అసిస్టెంట్ సాయి పెళ్లికి హాజరై సందడి చేశారు. సంప్రదాయంగా లుక్‌లో వచ్చి అందరి దృష్టిని ఆకర్షించారు. బిజీ షెడ్యూల్‌లోనూ పెళ్లికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అయితే ఈ పెళ్లి వేదికపై ఓ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. రష్మిక ఆశీర్వాదం కోసం నూతన దంపతులలు ఆమె కాళ్లకు నమస్కరించారు. దీంతో ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురైంది రష్మిక మందన్నా. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో నెట్టింట వైరల్ అవుతోంది. దీనిపై నెటజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. బిజీ సమయంలోనూ రష్మిక తన అసిస్టెంట్ పెళ్లికి హాజరు కావడం పట్ల అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# పవన్ ఓజి సినిమాలో మహేశ్ బాబు



తెలుగు చిత్ర పరిశ్రమలో రారాజుల కొనసాగుతున్న స్టార్‌లు పవన్ కళ్యాణ్, మహేష్ బాబు. క్రేజ్ పరంగా, మార్కెట్ పరంగా వీళ్లకు వీరే సాటి. వీళ్ల సినిమాలు రిలీజవుతున్నాయంటే ఆ రోజు టాలీవుడ్‌లో అదొక పండగే. అంతేకాదు వీళ్లిద్దరూ మంచి స్నేహితులని కూడా ఇండస్ట్రీలో చెప్పుకుంటుంటారు. ఆ మధ్య వీళ్లలో దూరం పెరిగిందని రూమర్స్ వచ్చాయి కానీ అదంతా ఏం లేదని.. తాము మంచి స్నేహితులమని పవన్ కళ్యాణ్ ఓ సందర్భంలో క్లారిటీ ఇచ్చేశాడు. కాగా వీరిద్దరూ కలిసి సినిమా చేస్తే చూడాలని ఫ్యాన్స్ మాత్రమే కాదు ప్రేక్షకులు సైతం ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నారు. జల్సాలో మహేష్ వాయిస్ ఓవర్ ఇస్తేనే థియేటర్‌లు ఊగిపోయాయి. అలాంటిది వీరిద్దరూ కలిసి ఒకే స్క్రీన్‌పై కనిపిస్తే పూనకాలు రావడం ఖాయం. అలాంటి పూనకాలు తెప్పించే వార్త ఒకటి నెట్టింట తెగ ట్రెండ్ అవుతుంది. ఓజీ సినిమాలో మహేష్ కొన్ని క్షణాల పాటు కనిపిస్తాడన్న న్యూస్ అందరిలో ఆసక్తి రేకెత్తిస్తుంది. కాగా మహేష్ ఇప్పటివరకు ఒక్క సినిమాలోనూ అతిథిపాత్రలో కనిపించలేదు. అలాంటిది మహేష్‌తో ఓజీలో క్యామియో చేయించాలని చిత్రయూనిట్ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారట.

పైగా ఇది త్రివిక్రమ్ సలహానేనని ఇన్‌సైడ్ టాక్. ప్రస్తుతం గుంటూరు కారంతో బిజీగా ఉన్న మహేష్ మరీ ఈ క్యామియో రోల్ గురించి ఏమంటాడో చూడాలి. అయితే కొంత వరకు మాత్రం ఇదే పక్కా గాసిప్ అనే అంటున్నారు. ఎందుకంటే ప్రస్తుతం మహేష్ తీరికలేకుండా గుంటూరు కారం షూటింగ్‌లో పాల్గొంటున్నాడు. సంక్రాంతికి ఎట్టి పరిస్థితుల్లో సినిమా రిలీజ్ చేయాలని ఫిక్స్ అయిపోయాడు. ఆ తర్వాత రాజమౌళి సినిమా కోసం రెడీ కానున్నాడు. మరీ ఈ లెక్కన మహేష్ క్యామియో చేసే టైమ్ ఎక్కుడుందన్న ప్రతిపాదన కొందరిది. అయితే గుంటూరు కారం తర్వాతే ఈ క్యామియోకి సంబంధించిన చర్చలు జరగనున్నాయని వినిపిస్తుంది. ఏదేమైనా పవర్ స్టార్, సూపర్ స్టార్ ఒకే తెరపై కనిపిస్తే తెలుగు సినీ ప్రేక్షకులకు మించిన ఆనందమయులు మరొకరు ఉండరు.

# సెక్షన్ ఆఫీసర్ కనుసైగల్లో

# అక్రమ షెడ్ నిర్మాణం

- భారీగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న మల్కాజ్గిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్
- లంచాలు ఇస్తే ఎలాగైనా నిర్మాణం చేసుకోవచ్చు పట్టింపే లేదు
- పేరుకు 2 నోటీసులు జారీ చేయడం అక్రమ సొమ్ము వసూలు చేయడం ఇదే ఇక్కడ డ్యూటీనా.?
- భారీగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న సెక్షన్ ఆఫీసర్, న్యాక్ ఇంజనీర్లు, చైన్ మెన్
- అక్రమ నిర్మాణాలకు హద్దు అదుపే లేదు వందల సంఖ్యలో నిర్మాణాలు





మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) "మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో యథేచ్ఛగా అక్రమ కట్టడాలు" ఈ పదాలు మీరు తరచు వార్తలు చదువుతూనే ఉండి ఉంటారు. ముఖ్యంగా మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో ఈ పదాలు, పత్రికలో కథనాలు సాధారణంగా మారిపోయాయి. మల్కాజిగిరి సర్కిల్ లో పనిచేసే టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి అక్రమాలను చూసి నగరవ్యాప్తంగా అధికారులు అవాక్కవుతున్నారు. సర్కిల్ పరిధిలో ఉన్న ఆరు డివిజన్లో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా భారీగా లంచాలు తీసుకొని టౌన్ ప్లానింగ్ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం సర్వసాధారణంగా మారిపోయింది. కేవలం వసూళ్ల కోసం మాత్రమే అధికారులు పనిచేస్తున్నట్లు సర్కిల్ లోని ప్రజలు భావిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ అధికారులు, బల్దియా విజిలెన్స్ అధికారులు అసలు పనిచేస్తున్నారా.? అనే తీరులో ఉండి పరిస్థితి, జీతాలు తీసుకోవడమే కాకుండా అధికారుల వద్ద కూడా విజిలెన్స్ అధికారులు మామూళ్లు తీసుకొని ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పూర్తి అవినీతిమయంగా మారిన విజిలెన్స్ విభాగంలో ఫిర్యాదు చేసినా కూడా విజిలెన్స్ అధికారులు పట్టించుకోవడంపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. నేరేడ్మెట్ డివిజన్ పరిధిలోని రహదారిపై ఈ షెడ్డు నిర్మాణం చూస్తే సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారుల అక్రమాలు ఏ విధంగా సాగుతున్నాయో ఇది ఒక ఉదాహరణగా తీసుకోవచ్చు, సెక్షన్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న తుల్జా సింగ్ కొందరి నాయకుల అండదండలతో యదేచ్ఛగా వసూళ్లు చేస్తున్నాడని అనేక ఆరోపణలు ఉన్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులపై ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకునే అధికారులు లేకపోవడంతో వీరి ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోతోంది. నేరేడ్మెట్ డిఫెన్స్ కాలనీలో నిర్మిస్తున్న ఈ కమర్షియల్ కట్టడం వెనక ఉన్న అధికారులు ఎవరు.? ఎందుకు ఇలాంటి అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవడం లేదనే ప్రశ్న సామాన్యులలో మెదులుతోంది. చిన్న ఇంటి నిర్మాణం చేసుకుంటే ముక్కు పిండి డబ్బులు వసూలు చేసే మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ అధికారులు ఇలాంటి అక్రమ కమర్షియల్ కట్టడాలకు ఎందుకు మౌనం వహిస్తున్నారు అని ప్రశ్నకి సమాధానం ఎవరు వెతకలేకపోతున్నారు. ఈ అక్రమ షెడ్ నిర్మాణం వెనక సెక్షన్ ఆఫీసర్ తుల్జా సింగ్ భారీ స్థాయిలో వసూలు చేశారని అందుకోసమే ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని రెండు నోటీసులు జారీ చేసి సెటిల్మెంట్ చేసుకున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. సర్కిల్ పరిధిలోని ఇంకా అనేక అక్రమ కట్టడాలు వెలుస్తూనే ఉన్నాయి కానీ టౌన్ ప్లానింగ్ అధికారుల చేతివాటం ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతోంది ఇదంతా చూస్తూ కూడా జోనల్ కమిషనర్, ఉన్నత అధికారులు మౌనం వహించడం వెనక మామూళ్ల పర్వం ఉందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైన జిహెచ్ఎంసి కమిషనర్ ఉన్నత అధికారులు మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా చూసే బాధ్యత ఎంతైనా ఉంది మరి ఉన్నత అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# ఇస్రోలో విషాదం ..!

- కౌంట్ డౌన్ చెప్పే సైంటిస్ట్ మృతి
- చంద్రయాన్-3 ప్రయోగం సమయమే చివరి కౌంట్ డౌన్



నెల్లూరు, (ప్రశ్న న్యూస్): ఇస్రోలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. రాకెట్ ప్రయోగాల సమయంలో వినిపించే గొంతు మూగబోయింది. ఇస్రో సైంటిస్ట్ వాలార్మతి హఠాత్తుగా కన్నుమూశారు. శనివారం చెన్నైలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆమె గుండెపోటుతో చనిపోయారు. వాలార్మతి చివరిసారిగా జులై 14న ఇస్రో ప్రతిష్టాత్మకంగా ప్రయోగించిన చంద్రయాన్-3 ప్రయోగం సమయంలో కౌంట్ డౌన్ చెప్పారు. ఇస్రో చేపట్టే ఎన్నో ప్రయోగాల సమయంలో లైవ్ స్ట్రీమింగ్‌కు ఆమె వాయిస్ ఇచ్చేవారు. ఇస్రో ప్రయోగాల సమయంలో వినిపించే వాలార్మతి గొంతు దేశ ప్రజలందరి గుండెల్లో నిలిచిపోతుంది. ఆమె మృతికి ఇస్రో సైంటిస్టులు సంతాపం తెలిపారు. 1959లో తమిళనాడులోని అరియలూర్‌లో జన్మించిన వలార్మతి 1984లో ఇస్రోలో సైంటిస్ట్‌గా చేరారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పేరుతో ఏర్పాటు చేసిన పురస్కారాన్ని మొదటిసారిగా 2015లో వాలార్మతి అందుకున్నారు.

# మేరా మాటి..మేరా దేశ్

- అన్ని రాష్ట్రాల మట్టితో స్మారక స్థూపం
- మట్టి సేకరణలో పాల్గొనాలని కిషన్ రెడ్డి పిలుపు



హైదరాబాద్,(ప్రశ్న న్యూస్) దేశవ్యాప్తంగా రాజకీయాలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వం 'మేరీ మాటీ – మేరా దేశ్:' కార్యక్రమం కొనసాగిస్తుందని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షులు కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 75 సంవత్సరాల 'ఆజాద్ కీ అమృత్ మహోత్సవం' సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేపట్టారన్నారు. గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ప్రతి ఒక్కరూ ఈ మట్టి సేకరణ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. స్వాతంత్రం కోసం పోరాడిన మహా నేతల ఇళ్లకు వెళ్లి మట్టిని సేకరించాలన్నారు. అక్టోబర్ 31వ తేదీన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం ముగుస్తుందని చెప్పారు. కర్తవ్యపథ్‌లో ప్రధాని మోదీ స్వయంగా ఈ కళాశాలను స్వీకరిస్తారని తెలిపారు. ఈ మట్టితోనే ఢిల్లీలో అమరవీరుల స్మారక స్థూపాన్నినిర్మిస్తున్నామన్నారు. తెలంగాణలో రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వామం కావాలని కిషన్‌రెడ్డి పిలుపు నిచ్చారు.

# ఐలాలో అంతం లేని అధికారుల అవినీతి

ఐల భూములలో వ్యాపార కేంద్రాలు, అధికారుల అవినీతికి నిదర్శనాలు

కోర్టు స్టే లా పేరుతో ఐలా స్థలాలలో అనుమతి లేని వ్యాపారాలు, స్కూళ్లు, ఫంక్షన్ హాల్ లు, హెూటలు

నోటీసులతో కాలం గడుపుతున్న అధికారులు

అనుమతులు లేకుండా అక్రమ కట్టడాలు నిర్మించిన వాటిపై చర్యలు తీసుకోరా.?

ఐలాలో అధికారుల కనుసైగల్లో అక్రమ నిర్మాణాలు

అవినీతి అక్రమాలపై పత్రికలో కథనాలు వచ్చిన స్పందించని ఐలా ఎండి, చైర్మన్, కమిషనర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఇండస్ట్రీ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఐలా) లో అనుమతులు లేకుండా అక్రమ కట్టడాలు కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్నారని అధికారులకు లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసిన వాటిపై చర్యలు తీసుకోకుండా దరఖాస్తు చేసిన వారినే బెదిరించి వారి దరఖాస్తులను వెనక్కి తీసుకునే విధంగా ఒత్తిడి తెస్తున్నారని ఫిర్యాదు దారులో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలు కమర్షియల్ నిర్మాణాలపై చర్యలు తీసుకోని కూల్చివేతలు చేయకుండా కేవలం నోటీసులు ఇచ్చి కాలయాపన చేస్తున్నారని ఐలాలో అవినీతి అధికారులదే రాజమని అధికారులు ఎలా చెప్తే అలా కిందిస్థాయి సిబ్బంది నడుచుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమాలు ఎన్ని జరుగుతున్నా చూసి చూడనట్టు ఉంటున్నారని దానికి కారణం ఏమిటని ప్రజలు గుసగుసలాడుతున్నారు. అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకోని కూల్చివేతలు చేయకుండా లోలోపల భారీగా లంచాలు తీసుకొని కావాలని నోటీసులతో కాలయాపన చేస్తూ వారికే భజన చేస్తున్నారని మండిపడుతున్నారు. అధికారులు అక్రమ నిర్మాణాలపై ఎందుకు చర్యలు చేపడతలేరని అక్రమ నిర్మాణదారులు ఐలా అధికారులు ఇద్దరు ములకాత్ అయ్యారని ప్రజలు బహటంగా విమర్శిస్తున్నారు. నోటీసులు ఇచ్చిన తర్వాత కూడా ఉప్పల్ ఐలా అధికారులు వాటిపై చర్యలు తీసుకోకపోవడం వెనకాల రాజకీయ నాయకుల వత్తిళ్లు ఉన్నాయా.? లేక లంచాలు తీసుకొని మొనం వహిస్తున్నారా అన్న ఆరోపణ వినిపిస్తున్నాయి. ఇండస్ట్రీ ఏరియాలో రాజకీయ నాయకుల అవినీతి దందాలు ఏమిటని అసలు వ్యాపారాలు నిర్వహించడానికి ఐలా స్థలాలు కేటాయించడం విడ్డూరంగా ఉందని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. అయినా నిబంధనల ప్రకారం పరిశ్రమలు నిర్వహించకుండా వ్యాపారాలు నిర్వహించే వాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకొని వాళ్ల భూములు అయినా స్వాధీనం చేసుకొని వ్యాపారాలు నిర్వహించే వారికి కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని చట్టంలో ఉన్న దానిని అమలుపరచడంలో ఐలా అధికారులు పూర్తిగా విఫలం చెందారు. అక్రమ నిర్మాణాలు జరగకుండా అరికట్టడంలో ఐలా అధికారులు ఎందుకు చర్యలు తీసుకుంటలేరని పరిశ్రమల నిర్వాహకులు ప్రశ్నిస్తున్నారు. ఉప్పల్ మాడ్రన్ బ్రెడ్ వద్ద శ్రీ చైతన్య కాలేజ్ ప్రక్కన నిర్మించిన కమర్షియల్ నిర్మాణాల కు అనుమతులు ఉన్నాయా.? ఫుట్ పాత్ పై నిర్మించిన ఈ కట్టడాలు అధికారులకు తెలియజేసిన ఓ రాజకీయ నాయకుడి ఒత్తిడితో ఈ నిర్మాణాన్ని పై అధికారులు లంచాలు తీసుకొని చర్యలు తీసుకోవడం లేదని ఉప్పల్ ఐలా మేనేజర్ మంజునాథ్, కమిషనర్ ఉమామహేశ్వరరావు బాధ్యతారహిత్యంగా వ్యవహరిస్తున్నారని అలాగే అక్రమార్కులకు సహకరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఐలా పరిధిలో పరిశ్రమలు కాకుండా వ్యాపారాలు నిర్వహించే వారిపై అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన నామ మాత్రం నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని అవినీతి అక్రమాలను ఐలా అధికారులే పెంచి పోషిస్తున్నారని ఇది ఎంతవరకు న్యాయమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.


ఐలాలో అవినీతి రాజ్యం

# చినుకుపడితే పీర్జాదిగూడ

# కార్పొరేషన రోడ్లన్నీ అధ్వానం

- ప్రజలు వచ్చే పోయే రోడ్లు అన్ని జలమయం - వాహనాదారులకు నిత్యం ప్రత్యక్షనారకమే
- ఎస్ ఎన్ డి పి పనులలో తీవ్ర నిర్లక్ష్యం - ముందుకు సాగని ఉప్పల్- నారపల్లి కారిడార్ పనులు
- పాలకుల నిర్లక్ష్యంతో పీర్జాదిగూడ ప్రజలకు తప్పని తిప్పలు.?
- వరదల భారీ నుండి ప్రజలను రక్షించాలని తుంగతుర్తి రవి డిమాండ్





**పీర్జాదిగూడ (ప్రశ్న న్యూస్) మల్కాజిగిరి :** మేడ్చల్ జిల్లా పరిధిలోని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో నెంబర్ వన్ అని డబ్బా కొట్టుకుంటున్న పాలక వర్గానికి వాస్తవాలు ఇప్పటివరకు తెలియకపోవడం విడురంగా మారింది. తేలికపాటి వర్షానికి ప్రధాన రహదారులు, కాలనీలు జలమయం అయ్యి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే మాత్రం కండ్లు కనిపిస్త లేవా అని తుంగతుర్తి రవి ప్రశ్నించారు. మంూడేళ్ళు కావస్తున్న పూర్తకాని ఎస్ ఎన్ డి పి పనులు ఒకవైపు ఉప్పల్ నారపల్లి ఎలివేటర్ కారిడార్ పనులు పూర్తి కాకపోవడంతో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు ప్రమాదాల బారిన పడుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. ఈ నేపథ్యంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి స్పందిస్తూ తేలికపాటి వర్షం పడ్డ కార్పొరేషన్ ప్రజలు బిక్కు బిక్కు మంటూ కాలం వెల్లదీస్తున్నారని, మూడు సంవత్సరాల క్రితం సుమారు 110 కోట్ల నిధులతో ప్రారంభమైన ఎస్ ఎన్ డి పి పనులు పూర్తికాక కార్పొరేషన్ లోని కాలనీలు నీట మునిగి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మేయర్, డిప్యూటీ మేయర్ ప్రజా సమస్యలను గాలికి వదిలేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉప్పల్-నారపల్లి కారిడార్ పనులు పూర్తికాక నిత్యం రద్దీగా ఉండే వరంగల్ ప్రధాన రహదారి గుంతల మయం కావడంతో వాహనదారులు ప్రజలు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు టాక్స్ చెల్లించిన ప్రజలకు రోడ్లు ఏర్పాటు కూడా చేయకుండా తెలంగాణ ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. కార్పొరేషన్ పరిధిలో నిధులు భారీగా గోల్మాల్ అయినాయని పాలకవర్గం నిధులను స్వాహా చేసినట్లు ఆరోపణలు వస్తున్న ఇప్పటి వరకు స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజల సమస్యలు తీర్చడంలో మంత్రి మల్లారెడ్డి పీర్జాదిగూడ మేయర్ డిప్యూటీ మేయర్లు పూర్తిగా విఫలం చెందారని ఇప్పటికైనా ప్రజలు గమనించి ప్రజా సమస్యలపై పోరాటం చేయాలన్నారు. ఇప్పటికైన ప్రజాప్రతినిధులు కళ్ళు తెరిచి యుద్ధప్రతిపదికన ఎస్ ఎన్ డి పి పనులు పూర్తి చేసి వరదల బారి నుండి పీర్జాదిగూడ ప్రజలను రక్షించాలని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కాలక్షేపం కోసం ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నాలు మానుకోవాలని అతి త్వరగా ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు పూర్తిచేయాలని తుంగతుర్తి రవి డిమాండ్ చేశారు.




Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588